ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, జూలై 29, 2009

13 వ శా. స. II స. వాల్యూం -- I నంబరు -- 4

శక సంవత్సరము - 1931, శ్రావణం - 7

## THURSDAY, THE 29th JULY, 2009

### 13 L.A. II S. VOL-- I No. - 4

7 - Sravan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| సహాయ కార్యదర్శులు | శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

**( పదమూడవ శాసనసభ : )**
**(రెండవ సమావేశము : నాల్గవ రోజు)**
**బుధవారము, జూలై 29, 2009**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

   (కర్ణాటక మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా, గోదావరి నదులపై కడుతున్న అక్రమ ప్రాజెక్టులకు సంబంధించి)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

5. సభా కార్యక్రమము

   (కర్ణాటక మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా, గోదావరి నదులపై కడుతున్న అక్రమ ప్రాజెక్టులకు సంబంధించి)

6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

7. జీరో అవర్

8. ప్రకటన

   (29-07-09 తేదీ సాయంత్రం 4-00 గంటలకు సెంట్రల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సెమినార్ గురించి)

9. సభా కార్యక్రమము

   (28-07-09 తేదీ నాడు హౌస్‌లో శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుని ఉద్దేశించి శ్రీ కె.రోశయ్య చేసిన కామెంట్స్ గురించి)

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri Pocharam Srinivas Reddy Garu and others regarding illegal construction of irrigation projects of Krishna, Bheema and Godavari rivers by Karnataka and Maharashtra Government is disallowed.

Adjournment Motion given notice of by Sri B. Satyananada Rao garu and others regarding the need to provide drinking water facilities and other basic amenities in social welfare hostels in the State is disallowed.

Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding likely environment imbalance due to open cast mining taken up by the Singereni collieries Company is disallowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi garu and others regarding the brutal murder in Habeeb Nagar Police Station limits on 28th July 2009 is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the measures taken to prevent atrocities on women in the State is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu and others regarding the need to bring changes in law to prevent atrocities on women particularly on college girls in the State is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy and others regarding the measures taken up to prevent atrocities on women and college girls in the State is disallowed.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): At least a statement could be given.....

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ ః మహిళల మీద జరుగుతున్న దాడులపై వాయిదా తీర్మానాన్ని అనుమతించండి.

"బాబ్లీ ఆపండి – శ్రీరాంసాగర్ కాపాడండి‘‘,

‘‘రాష్ట్ర ప్రజల ప్రయోజనం సున్న, వైఎస్ స్వప్రయోజనం మిన్న"

"జలయజ్ఞం కాదు, ధనయజ్ఞం"

"బాబ్లీ సహా మహరాష్ట్ర నిర్మించే 11 ప్రాజెక్టులు తక్షణమే నిలుపుదల చేయాలి" -

( అని రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం సభ్యులు ప్రదర్శించసాగారు)

శ్రీ ఎం. నర్సింహులు (తుంగతుర్తి)ః గోదావరిపైన మహారాష్ట్ర ఆనకట్టలు కడితే, దిగువన మన రాష్ట్రంలో పిల్ల కాలువలు తవ్వితే ప్రయోజనం ఏమిటి సార్?

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః ఓపెన్ కాస్ట్ మైనింగ్‌వల్ల పర్యావరణం నాశనమైపోతున్నది.

(అంతరాయం)

శ్రీ ఎం. నర్సింహులు : మహరాష్ట్ర, కర్నాటకలతో ఈ ప్రభుత్వం కుమ్మక్కయింది. రాష్ట్ర ప్రజల హక్కులను ఇతర రాష్ట్రాలు హరించి వేస్తుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

మిస్టర్ స్పీకర్ : ఆ అంశం చాలా ముఖ్యమైనది కాబట్టే లఘు చర్చకు బీఏసీలో ఒప్పుకోవడం జరిగింది. ఆజెండాలో రెండవ అంశంగా ఉంది. బీఏసీలో ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత ...........

(శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి నుంచి అంతరాయం)

శ్రీనివాసరెడ్డిగారూ, మీరు చాలా సీనియర్ సభ్యులు. ఆ అంశం సభలో చర్చకు వస్తుంది. దాని గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదు. బడ్జెట్‌పై చర్చ ఇపుడు జరుగుతుంది. బడ్జెట్‌పై మీ పార్టీ సభ్యులే ఈరోజు మాట్లాడతారు. దానిలో టేకప్ చేయండి. వేరే ఫార్ములాలో ఖచ్చితంగా అనుమతిస్తాను.

(అంతరాయం)

అన్నీ తెలుసు. దాని ప్రాముఖ్యతను బట్టి లఘు చర్చలో అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాద అంశాన్ని రెండవ అంశంగా పెట్టడం జరిగింది. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు మీ సభా నాయకులకు తెలుసు. రెండవ రోజు ఫిక్స్ కాకున్నా కూడా......

(అంతరాయం)

బడ్జెట్‌లో చర్చించేందుకు మరో అవకాశం ఉంటే మీరు తీసుకోవాల్సిన అవసరంలేదు. మీరు ప్రస్తావించిన అంశం కూడా చాలా ముఖ్యమైన విషయం. మహిళలు, కళాశాల విద్యార్థినులపై జరుగుతున్న అత్యాచారాలను వేరే రూపంలో ఖచ్చితంగా తీసుకోవడం జరుగుతుంది. Let's go to the Question Hour. We will ask them to give statement. I will request the Home Minister to give statement.
ఉ. 8.40

SRI AKBARUDDIN OWAISI : Sir the people in that area are in tense.....

MR. SPEAKER : I will request the Home Minister to give a statement. .....

(జలయజ్ఞం కాదు, ధన యజ్ఞం, బాబ్లీ ఆపండి, శ్రీరాంసాగర్ కాపాడండి, రాష్ట్ర ప్ర'జల' ప్రయోజనం సున్న, వైఎస్‌కు స్వప్రయోజనమే మిన్న, కృష్ణా గోదావరి అక్రమ ప్రాజెక్టులు ఆపండి, చేతకాదనుకుంటే దిగిపోండి అన్న నినాదాలు రాసిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ, తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు )

MR. SPEAKER : All are respectable Members Please take your seats.

శ్రీ ఎం. నర్సింహులు : పైన మహారాష్ట్రలో అక్రమ ప్రాజెక్టులు కడుతూ వుంటే, క్రింద పిల్ల కాల్వలు తవ్వితే ప్రయోజనమేముంది?

MR. SPEAKER : బడ్జెట్‌లో ఆ విషయాలన్నీ మాట్లాడండి.

('ఆపండి, ఆపండి అక్రమ ప్రాజెక్టులు ఆపండి' అంటూ నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు )

శ్రీ ఈటెల రాజేందర్ : సార్, ఓపెన్ కాస్ట్ మైనింగ్ గురించి చర్చకు అవకాశమివ్వండి.

MR. SPEAKER : We have already discussed the topic in the BAC. బిఏసీలో నిర్ణయం తీసుకున్నాము. బడ్జెట్ మీద చర్చ వుంది. అప్పుడు డిప్యూటీ స్పీకర్ గారు వస్తారు, మీకు పూర్తి సమయం వుంది. అప్పుడు ఈ ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్స్ గురించి మాట్లాడండి.

(అంతరాయం)

దానికి ఇంపార్టెన్స్ వుంది కాబట్టే, ఆ సబ్జెక్టును షార్ట్ డిస్కషన్ క్రింద మీరే డిసైడ్ చేసారు. బిఏసీలో వున్న మీ గౌరవ సభ్యులే డిసైడ్ చేసారు. Please sit down. Let's go into the Question Hour.

శ్రీ ఈటెల రాజేందర్ : సార్, మీరొక డేట్ ఇవ్వండి.

MR. SPEAKER : You please come in some other form, we will take it up. Some other form లో మీరు నోటీస్ ఇవ్వండి, we will allow it. It is an important issue, we will allow it. Question No. 204, Minister for Rural Water Supply.........

(తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీల గౌరవ సభ్యులచే సభకు అంతరాయం)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాజంపేట నియోజకవర్గం, సిద్ధవటం మండలానికి రక్షిత మంచినీరు

ప్రశ్న నెం. 21 (204)

శ్రీ ఎ. అమరనాథ రెడ్డి (రాజంపేట)– గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని సిద్దవటం మండలం, మాధవరం ప్రాంతం చుట్టుప్రక్కల గ్రామాలకు పెన్నా నది నుండి రక్షిత మంచి నీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితమే రు. 4.00 కోట్లు మొత్తంగా అంచనా వేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇందుకోసం ఏవేని టెండర్లను పిలవడం జరిగిందా;

ఇ) సదరు పనిని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది; రక్షిత మంచి నీరును ఎప్పటిలోగా సరఫరా చేయడమవుతుంది?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూప్):**

అ) అవునండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(INTERRUPTIONS)

MR. SPEAKER : Please sit down. We have already lost 15 minutes. It is not proper. Please sit down. అందరూ సీనియర్సే, మీకు రూల్స్ చదివి వినిపించడం బాగుండదు. దయచేసి కూర్చోండి. We have taken a decision to have discussion. ఇక్కడ డిస్కషన్ చేద్దామని, దాని ప్రాముఖ్యతను బట్టి ఆల్‌రెడీ నిర్ణయం తీసుకున్నాము. మన అజెండా ప్రకారం ఎప్పుడు డిసైడ్ చేస్తామో, చేస్తాము. అమర్‌నాథరెడ్డి గారూ...

శ్రీ ఏ. అమర్‌నాథ్‌రెడ్డి : అధ్యక్షా, సిద్ధవటం మండలం, మాధవరం ప్రాంతం చుట్టుప్రక్కల 24 గ్రామాలకు ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా వుందని, రెండు సంవత్సరాల క్రితం రు. 4 కోట్లతో మంచినీటి పథకాన్ని ఇచ్చేందుకుగాను ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపడం జరిగింది. అదే విధంగా, సిద్ధవటంలో పెన్నా బ్రిడ్జి ప్రారంభానికి వచ్చినప్పుడు గౌరవనీయ ముఖ్యమంత్రి గారు కూడా సిద్ధవటానికి మంచినీరు ఇచ్చేందుకు ప్రాముఖ్యతనివ్వడం జరిగింది. దానికి సంబంధించి రు. 90 లక్షలతో ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపడం జరిగింది. రాజంపేట మండలం, అన్నమయ్య ప్రాజెక్టు నుంచి రాయచోటి నియోజకవర్గానికి, కోడూరు నియోజకవర్గానికి త్రాగునీరు పోతున్నప్పుడు, రాజంపేట అన్నమయ్య ప్రాజెక్టు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కూడా మాకు త్రాగునీరు అందించాలి అని కోరడం జరిగింది. అన్నమయ్య ప్రాజెక్టు చుట్టుప్రక్కల గ్రామాల వారికి త్రాగునీరు అందించడానికి రు. 4 కోట్లతో ప్రపోజల్స్ ప్రభుత్వానికి పంపడం జరిగింది. అందువల్ల, వాటికి తొందరగా టెండర్లు పిలిచి, వారందరికీ కూడా త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా,......

## సభా కార్యక్రమము
## (కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా, గోదావరి నదులపై కడుతున్న అక్రమ ప్రాజెక్టులకు సంబంధించి)

("ఆపండి, ఆపండి అక్రమ ప్రాజెక్టులు ఆపండి" అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : It is not fair. Disturbing the Question Hour daily is not fair. Please sit down. Question Hour is the property of the Members. రోజూ ఈ విధంగా డిస్టర్బ్ చేయడం మంచిది

కాదు. మేము డిస్కషన్‌కు తీసుకుంటున్నాము. బడ్జెట్ మీద డిస్కషన్‌లో అవకాశం వస్తుంది. ఒకటిన్నర, రెండు గంటలు పూర్తి సమయం దీని గురించి మాట్లాడండి. దయచేసి కూర్చోండి. ప్రతిరోజూ మీరు ఫస్ట్ అవర్‌ను డిస్టర్బ్ చేయడం మంచి పద్ధతి కాదు. We have to follow some rules and regulations. ఈ రూల్స్, రెగ్యులేషన్స్ అందరూ ఫాలో అయితేనే మనం బిజినెస్ చేసుకోగలుగుతాము. You are deviating Rules and Regulations everyday. It is not proper. We have already lost about 17 minutes. You please come in a different form. I will allow you when your turn comes. Once I have disallowed again I will not go into the subject. I will surely allow you but, come in a different form. Be a constructive Opposition. Help the Chair. Now please sit down. If you want debate...... I will allow you. I appeal to you once again. You are disturbing the House. First hour is Question Hour. Please don't disturb the Question Hour. You are wasting the valuable time. We are spending approximately Rs.10,000/- per minute. Don't disturb the House. Please sit down. Don't make it a habit of disturbing the House. It is not proper. First Hour is the Question Hour. పార్లమెంట్‌లో గాని, ఇక్కడ గాని ఫస్ట్ అవర్ అనేది మీ అవర్. Don't lose your hour. Your question is very valuable. మీ కాన్స్టిట్యూయెన్సీకి గాని, జిల్లాకుగాని, మీ ప్రాంతానికి గాని సంబంధించిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే దాన్ని డిస్టర్బ్ చేయడమనేది మంచి పద్ధతి కాదు. దయచేసి కూర్చోండి. It is an important subject, we will take it in a different form.........

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): హోం మినిస్టరు గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER : We will do that. Come and meet me in the Tea break, I will advise you. Now please sit down. ఏ విధంగా ఈ హౌస్‌లో చర్చకు తీసుకురావాలనే దానిపై 'టీ' బ్రేక్‌లో కలవండి, నేను మీకు సూచిస్తాను. దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారూ..

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే సభకు అంతరాయం )

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అమరనాథరెడ్డి గారు...

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తిరిగి నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : Please cooperate with the Chair. Be a reasonable Opposition party. Be a constructive Opposition party. We will take it up. Come and meet me in the Tea break.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## (ప్రశ్న నెం.21)(204 )(కొనసాగింపు)

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ అమర్‌నాథరెడ్డి గారు రాజంపేట నియోజకవర్గానికి సంబంధించి సిద్ధవటం మండలం గురించి ప్రశ్న అడగటం జరిగింది. అయితే సప్లిమెంటరీలో, సిద్ధవటం మండలం, అదేవిధంగా సిద్ధవటం గ్రామం, రాజంపేట మండలం చుట్టుప్రక్కల 24 గ్రామాలను గురించి అడగటం జరిగింది.

ఉ.8.50

రాజంపేట మండలానికి సంబంధించి 24 గ్రామాల గురించి అడగటం జరిగింది. సిద్ధవటం మండలంలో ఇప్పటికే ఒక సిపిడబ్ల్యు స్కీము నడుస్తున్నది. అయితే సిద్ధవటం.......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER : This is not a constructive opposition. You are failing in your duties. This is not proper. You have got no right to disturb the House. I am requesting you to please sit down. You are disturbing the time of the House. Leader of the Opposition garu this is not proper. I request you to ask the Members to sit down. You are disturbing the valuable time of the House. This is not proper. Please sit down. We will take up a discussion. Please sit down. I have to implement the BAC norms as we have decided in BAC, it will be taken up. Minister garu complete your answer.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, సిద్ధవటం మండలంలో ఇప్పటికే సిపిడబ్ల్యు స్కీము పనిచేస్తున్నది. అదే విధంగా 12 పిడబ్ల్యు స్కీములు పనిచేస్తున్నాయి. రాజంపేట మండలంలో కూడా సిపిడబ్ల్యు స్కీము కావాలని గౌరవ సభ్యులు అడగటం జరిగింది. సిద్ధవటం మండలంలో ఉన్న ఫ్లోరైడ్ బాధిత ఏరియాల్లో అప్పటి గౌరవ ముఖ్యమంత్రి గారు కడప జిల్లా పర్యటనలో సిద్ధవటం మండలంలో ఇంకొక సిపిడబ్ల్యు స్కీము తప్పనిసరిగా ఇస్తామని మాటివ్వడం జరిగింది. అన్నమయ్య ప్రాజెక్టు నుంచి కోడూరు నియోజక వర్గం పుల్లంపేట మండలానికి నీళ్లు వెళుతున్నాయి. 60 కిలోమీటర్ల దూరంలో గల రాయచోటి మునిసిపాలిటీకి నీళ్లు వెళుతున్నాయి. 20 కిలోమీటర్ల దూరంలోగల రాజంపేట మునిసిపాలిటీకి నీళ్లు వెళుతున్నాయి. రాజంపేట పరిసర గ్రామాలకు మంచి నీరు అందటం లేదనే ఆవేదన రాజంపేట రూరల్ మండల గ్రామాల్లో ఉంది. వాళ్లందరికీ నీళ్లిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు మాటివ్వడం జరిగింది. కడప జిల్లాకు వరల్డ్ బ్యాంకు ద్వారా చేపట్టే ప్రాజెక్టుల్లో ప్రపోజ్ చేయటం జరిగింది. వరల్డ్ బ్యాంకు సహాయంతో చేపట్టే ప్రాజెక్టుల్లో విశాఖపట్టణం, ప్రకాశం, కడప, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, కరీంనగర్ ఈ 6 జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్టుల్లో రు.862 కోట్ల సహాయాన్ని ప్రపోజ్ చేయటం జరిగింది. కడప జిల్లాలో వరల్డ్ బ్యాంకు సహాయంతో గౌరవ సభ్యులు అడిగిన సిద్ధవటం, రాజంపేట రూరల్ గ్రామాలకు ప్రాజెక్టులను లింకప్ చేసి ఆ రెండు మండలాలకు తప్పనిసరిగా మంచి నీరు అందించటం జరుగుతుంది.

('ఆపండి, ఆపండి అక్రమ ప్రాజెక్టులు ఆపండి' అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER : I will not yield to the pressure tactics. You please sit down. You request I will consider.

శ్రీ ఎ.అమరనాథరెడ్డి : అధ్యక్షా, ఆ మూడు స్కీములకు ఎప్పటి లోపల టెండర్లను పిలుస్తారు? మంచినీటిని ఎప్పటి లోపల అందించగలరు అని మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, ఎప్పటి లోపల పని పూర్తి చేస్తారో స్పష్టంగా చెప్పండి.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు కేవలం సిద్ధవటం మండలం గురించి మాత్రమే ప్రశ్న అడగటం జరిగింది. రాజంపేట రూరల్ మండలం, సిద్ధవటం గ్రామం మరియు మండలం గురించి కూడా సప్లిమెంటరీ ప్రశ్నలో అడుగుతున్నారు. వివిధ జిల్లాల్లోని ప్రాజెక్టుల నిర్మాణం రు.862 కోట్లు వరల్డ్ బ్యాంకు సహాయంతో జరుగుతుంది. అందులో కడప జిల్లా కూడా ఉంది. రాబోయే మూడు, నాలుగు నెలల్లో వరల్డ్ బ్యాంకు సహాయంతో ప్రాజెక్టులు ఇంప్లిమెంట్ అవుతాయి కాబట్టి సిద్ధవటం మండలానికి రు.4 కోట్లు,

రాజంపేట రూరల్ మండలానికి రు.4 కోట్లతో రెండు సిపిడబ్ల్యు స్కీములు ప్లాన్ చేయటం జరిగింది. ఇప్పటికే నేను ఎస్.ఈ గారితో రెవ్యూ చేయటం జరిగింది. కాబట్టి వెంటనే ఈ రెండు ప్రాజెక్టులకు టెండర్లను పిలిచి పని మొదలు పెడతాం.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (శ్రీశైలం): అధ్యక్షా, డ్రింకింగ్ వాటరుకి సంబంధించి.......

(శ్రీ మోత్కుపల్లి నర్సింహులుచే అంతరాయం)

MR.SPEAKER : Let the question be over. Please sit down. మీ ఇష్టమొచ్చినప్పుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వటానికి కాదు నేనిక్కడ ఉండేది. When it is required I will give you. Under pressure I will not do it.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, కేవలం రాజంపేట నియోజక వర్గంలో మాత్రమే కాదు. త్రాగు నీటి పథకాలు రాష్ట్రంలో చాలా చోట్ల ఆగిపోయి ఉన్నాయి. ఆత్మకూరు నియోజక వర్గం విషయానికొస్తే వెలుగోడు రిజర్వాయరు నుంచి ఆత్మకూరుకు రు.12 కోట్ల అంచనాతో టెండరు పిలవటం జరిగింది. కానీ రు.4 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి మిగతా పనికి టెండర్లు పిలవటం లేదు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఫౌండేషన్ చేసిన ప్రాజెక్టుల్లో ఇది కూడా ఒకటి కనుక ఈ పనిని ఎప్పటి లోపల పూర్తి చేస్తారు? అక్కడ ఉన్న ప్రజలకు నీటి వసతిని ఎప్పటి లోపల కల్పిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు ప్రశ్నలో ప్రస్తావించని నియోజక వర్గం గురించి అడిగారు కాబట్టి మీ దగ్గర సమాధానం ఉంటేనే ఇవ్వండి. లేకపోతే లేదని చెప్పండి.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రతాపరెడ్డి గారు అడిగిన ప్రశ్న ఆత్మకూరు నియోజక వర్గానికి సంబందించింది. అది రు.12 కోట్లతో నాబార్డ్ సహాయంతో తీసుకోవటం జరిగింది. అయితే నాబార్డ్ యొక్క వడ్డీ రేటు ఎక్కువ కనుక ఆర్దిక శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది.

మిస్టర్ స్పీకర్ : సార్ట్ అవుట్ చేయండి. సార్ట్ అవుట్ చేసి వెంటనే దాన్ని అమలు చేసేలా చూడండి.

శ్రీ పి.విశ్వరూప్ : నాబార్డ్ వడ్డీ రేటు కూడా తగ్గించనుంది. అది కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టు కాబట్టి నాబార్డ్ ద్వారా కాకపోతే రాష్ట్ర బడ్జెట్ నుంచైనా తీసుకొని పూర్తి చేస్తాం.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, రక్షిత మంచినీటి పథకాలు ఒక్క కడప జిల్లాలో మాత్రమే కాదు, చాలా చోట్ల టెండర్లు పిలిచి నిధులు లేక పనులు ఆగిపోయాయని ఇంజనీర్లు చెబుతున్నారు. ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని వెలువాడ మండలంలో గానీ, దొర్నిపాడు మండలంలో గానీ చాలా చోట్ల పనులన్నీ ఆగి పోయాయి. ఇవన్నీ పూర్తి చేయటానికి ఆర్‌డబ్ల్యుఎస్ వద్ద నిధులున్నాయా? లేవా? ఉంటే ఎప్పటి లోపల పూర్తి చేస్తారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, ఎక్కడైతే పూర్తి కాని ప్రాజెక్టులున్నాయో ఇప్పటికే మేము వివిధ శాఖలతో రెవ్యూ చేయటం జరిగింది. పూర్తి కాని ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతున్నది. ఆళ్లగడ్డ

నియోజక వర్గం మాత్రమే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైతే ప్రాజెక్టులు మొదలయ్యి నిధుల కొరతతో ఆగిపోయాయో వాటన్నిటిని ప్రాధాన్యత క్రమంలో మొదలయ్యి ఆగిపోయిన ప్రాజెక్టులను ముందుగా టేకప్ చేసి ఈ సంవత్సరంలోనే పూర్తి చేయటం జరుగుతుంది.

## సభా కార్యక్రమము
## (కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా, గోదావరి నదులపై కడుతున్న అక్రమ ప్రాజెక్టులకు సంబంధించి) (కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఏవైతే ప్రాధాన్యత కలిగిన అంశాలు ఉన్నాయో వాటిని వాయిదా తీర్మానాలలో మీ దృష్టికి గానీ, ప్రభుత్వం దృష్టికి గానీ తెచ్చే అవకాశం ఉంది. బాబ్లీ పైన 14 ప్రాజెక్టులు, కృష్ణా పైన .......

MR.SPEAKER : Don't go in to that subject..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కేవలం సబ్జెక్టు రిఫరెన్సు ఎందుకిచ్చామో చెబుతున్నాను. బాబ్లీ పైన,కృష్ణా పైన అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు. బాబ్లీ గురించి కేంద్ర ప్రభుత్వం ఒక టీమ్‌ని పంపించింది. కృష్ణా మీద వాళ్ల ఇష్ట ప్రకారం కట్టుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గారూ, ఆ అంశం చాలా ప్రాముఖ్యత కలిగిందని అందరు నాయకులు బిఏసి మీటింగ్‌లో నిర్ణయించటం జరిగింది. ప్రయారిటీ ప్రకారం లిస్టులో మొదటిది ధరల పెరుగుదల అంశం, రెండవదిగా ఈ అంశాన్ని పెట్టుకోవటం జరిగింది. ధరల పెరుగుదల అంశం మీద షార్ట్ డిస్కషన్ అవగానే మనం ఈ అంశాన్ని టేకప్ చేద్దాం. ఇంకా ప్రాముఖ్యత కలిగియున్నదని మీరు అనుకుంటే బడ్జెట్ డిస్కషన్‌లో మీరు మాట్లాడుతున్నారు కాబట్టి ఆ సమయంలో మీరు దీని గురించి మాట్లాడితే ప్రభుత్వం సమాధానం ఇస్తుంది. When there is an opportunity for any one to talk either in the Governor's address or the Budget, no adjournment motion can be allowed in the house. These are the Rules which stand, because of importance షార్ట్ డిస్కషన్‌లో మనం రెండవ అంశంగా నిర్ణయించుకున్నాం కాబట్టి మొదటి అంశం పూర్తి కాగానే రెండవ అంశంగా అంతర్ రాష్ట్ర జల వివాదం మీద చర్చిద్దామని నిర్ణయించుకున్నాం. ఇంకా ప్రాముఖ్యత ఉందంటే ఈరోజే బడ్జెట్‌కు సంబంధించిన చర్చలో ఈ అంశం మీద మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, అక్కడ కన్‌స్ట్రక్షన్ జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఒక టీమ్‌ని పంపించింది. మీరు ఈ సమయంలో దాని మీద చర్చించకుండా ఎప్పుడో చర్చించుకుందామంటే మన హక్కులను మనం ఏ విధంగా రక్షించుకోగలం? కేంద్రప్రభుత్వ టీము వారి రిపోర్టును రేపు ఇవ్వబోతున్నారు. కానీ మీరు వాయిదా తీర్మానాలలో ఎలాంటి విషయాలను అనుమతించమని అన్నారు. కానీ ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన అంశాన్ని ఒకవేళ వాయిదా తీర్మానంలో కాకపోతే ఇంకొక ఫార్ములా మీరు చెప్పండి. వెంటనే చర్చించవలసిన అవసరం ఉంది. కానీ అన్నీ అయిపోయిన తరువాత మీరు చర్చించి ఏమి చేస్తారు?

మిస్టర్ స్పీకర్ : మీరు ఈరోజే బడ్జెట్ చర్చలో ఈ విషయం మీద మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మీరు అర్థం చేసుకోవటం లేదు. మేము రికార్డుల కోసం మాట్లాడటం లేదు. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని వచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాట్లాడుతున్నాం. దీనికంటే ముఖ్యమైన ప్రజా సమస్య లేదని నా ఉద్దేశం. రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టే పరిస్థితి వచ్చింది. మేము కలిసి వస్తామంటున్నాం. మేము చాలాసార్లు ముఖ్యమంత్రి గారికి చెప్పాం. మేము చాలా స్పష్టంగా ఢిల్లీకి రమ్మంటే వస్తాం, ఎక్కడకు రమ్మన్నా వస్తాం మీరు 5 ఏళ్లు ఈ విధంగా చేయటం వలన బాబ్లీ పైన 14 ప్రాజెక్టులు కట్టారు. మీరు ఒకసారి ప్రభుత్వాన్ని అడగండి.

ఉ.9.00

MR.SPEAKER: Question No.270, Minister for Law, Courts and Technical Education.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అవసరం లేదండీ. We have decided that in the BAC. మీరు బడ్జెట్‌పైన చర్చలో మాట్లాడండి, they will reply. Don't waste the time of the House. మీరు బడ్జెట్లో మాట్లాడితే, it will be taken up. Second discussion we have put it in short discussion. We will take it up. It is very important. I know all that.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు(నగరి): అధ్యక్షా, ఢిల్లీకి తీసుకుపోతామని ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు సార్ ...

(అంతరాయం)

MR.SPEAKER: Question No.270, Minister for Law Courts and Technical Education.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, వాక్ అవుట్ చేయడానికి కూడా మాకు ఇబ్బంది లేదు.

మిస్టర్ స్పీకర్: లేదండీ, క్వశ్చన్ అవర్‌లో వాక్ అవుట్ చేయడానికి లేదు. ఇంతకు ముందు శాసన సభా వ్యవహారాల మంత్రిగా పనిచేసిన గౌరవ సభ్యులున్నారు వారిని కూడా అడగండి. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మేము దాదాపు ప్రయత్నం చేస్తున్నాం.....

(ఈ సందర్భంలో ఎంఐఎం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు తమకు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని గౌరవ సభాపతిని అభ్యర్థిస్తూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

MR.SPEAKER: As a Leader of the Opposition, I allowed him. If they misuse the mike, it is left to them. If they want to protest , let them protest.

(INTERRUPTIONS)

SRI AKARUDDIN OWAISI: We also gave an Adjournment Motion. We never got the mike.

MR.SPEAKER:- Because he is the Leader of the Opposition, I have allowed.

SRI AKARUDDIN OWAISI:- In what capacity they are protesting sir. We also gave an Adjournment Motion. Two persons have died in Mallepally. Everybody should be given the mike.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Akbaruddin please sit down, listen to what he says and then talk.

(INTERRUPTIONS)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు ఎప్పుడైనా గౌరవ ప్రతిపక్ష సభ్యులు హౌసులో అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు, అది మీరు (గౌరవ సభాపతి) డిస్-ఎలో చేసిన తరువాత అదే సబ్జెక్ట్ పైన నిరసన గాని, ప్రొటెస్టులుగాని చెప్పే సాంప్రదాయం ఈ సభలో ఇంతకుముందెప్పుడూ లేదు.

(అంతరాయం)

ఆ విధంగా మీరు (గౌరవ సభాపతి) అడ్జార్న్‌మెంట్ మోషన్లో నిరసన చెప్పడానికి అవకాశమిస్తే, తెలుగుదేశం పార్టీకి ఇచ్చినప్పుడు, మిగిలిన అన్ని పార్టీలకు కూడా ఇవ్వవలసి వస్తుంది. క్వశ్చన్ అవర్లో ప్రతి రోజూ ఈ నిరసనలు చెప్పే కార్యక్రమాలకే సరిపోతుంది. అదేవిధంగా పెడదామనుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. వాళ్లు నిరసన చెబితే, వాళ్లు బయటకు వెళ్లిన తరువాత గాని, నిరసన చెప్పి కూర్చున్న తరువాత గాని, మేము మళ్లీ మాట్లాడవలసి వస్తుంది. మళ్లీ ఫైనల్ వర్డ్ మాదే అవుతుంది. కాబట్టి, ఇవన్నీ ఆలోచించి రూలింగ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Akbaruddin please sit down, listen to what he says and then talk.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మేము ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేసాం. అక్రమంగా కడుతున్న ప్రాజెక్టులు బాబ్లి గాని, కృష్ణనది పైన కాని....

(Interruptions from the Hon'ble Member Sri Akbaruddin Owaisi)

MR.SPEAKER: Please sit down Akbar. Please listen to what he says and then talk.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గోదావరి పైన బాబ్లి తోబాటు మరో 14 ప్రాజెక్టులు ...... అదేమాదిరిగా కృష్ణనది పైన కట్టే ప్రాజెక్టులు...

(అంతరాయం)

MR. SPEAKER : Leader of the Opposition.. Please wait for one minute. It has got nothing to do with the Government. It is a procedural matter. I have taken a decision. You can not criticize the decision of the Speaker. It is very clear ruling. I have rejected your adjournment motion. That is where it stands. Then what is that you want to walk out on. Let me know. I have dis-allowed your adjournment motion . Please sit down.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, మిమ్మల్ని క్రిటిసైజ్ చేయలేదు. సి.ఎం గారు, ప్రభుత్వం స్పందించింది కాబట్టి, చెబుతున్నాం.

MR.SPEAKER: I have dis-allowed your adjournment motion. Please sit down . You sit down. Your leader can defend himself.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఇదే హౌసులో అడ్జార్న్‌మెంట్ మోషన్ పైన క్వశ్చన్ అవర్‌లో ప్రతిసారీ, It is the right of the opposition. మేము అనుకున్నది రాకపోతే ప్రొటెస్ట్ చేసే అవకాశం ఉంది. వాకౌట్ చేసిన సందర్భాలున్నాయి. ముఖ్యమంత్రిగారికి అది కూడా తెలియకపోతే..... ఆయన అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు ఆయన కూడా చేసారు. వెళ్లి రికార్డులు కూడా చూడండి. You have done, so many times, you go through the records. . అపోజిషన్లో మీరు కూడా అప్పుడు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు అప్పుడు అపోజిషన్ లీడర్‌గా ఉన్నారు. ఎన్నోసార్లు చేసారు. ఆ రైట్ కూడా మాకు లేదా? That 's what I am asking. మేము మీ మీద (గౌరవ సభాపతి) ప్రొటెస్ట్ కాదు, మా ప్రొటెస్ట్ గవర్న్‌మెంట్ మీద.

మిస్టర్ స్పీకర్ : దీని పైన గవర్న్‌మెంట్‌కు ఏమి సంబంధం ఉందండీ? నేను రిజెక్ట్ చేసిన అడ్జార్న్‌మెంట్ మోషన్ పైన గవర్న్‌మెంట్‌కు ఏమి సంబంధం?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: విషయం ఏమిటంటే...

MR.SPEAKER: I have rejected your adjournment motion. It is not in order అని రిజెక్ట్ చేసాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు బీఏసీలో డిస్కస్ చేసినప్పుడు మేము చెప్పాం. తెలుగు దేశం పార్టీ, దీనికి పార్టీ కాదని చెప్పాం. మేం అపోజ్ చేసాం, వ్యతిరేకించాం. వెంటనే తీసుకోవాలని చెప్పాం.

MR.SPEAKER: Telugu Desam is also a party to the decision. It is taken by every one.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రజా సమస్యల పైన ఒక్కొక్క పార్టీ వాళ్లు ఒక్కొక్క యాక్టివిటీ తీసుకుంటాం. పార్లమెంట్లోగాని, అసెంబ్లీలోగాని ఒకసారి మీరు చూస్తే, చాలాసార్లు అయిదారు రోజులు పూర్తిగా డిస్కషన్ కూడా జరగకుండా ప్రొటెస్ట్ చేసిన రోజులున్నాయి. ఈ రోజు కూడా we are very clear. దీని కంటే ముఖ్యమైన సమస్య లేదు. ఈ రాష్ట్రంలో ఒక ప్రక్క కరువొచ్చి, ఒక ప్రక్క పైన (మహారాష్ట్రలో) ప్రాజెక్టులు కట్టి, నీళ్లు రానటువంటి పరిస్థితులు వస్తే, త్రాగడానికి నీళ్లు లేకుండా....

(అంతరాయం)

SRI PONNALA LAKSHMAIAH:- I would like to draw the attention to" Rule 66"

(Repeated interruptions from Opposition parties.)

MR.SPEAKER: It is not a correct practice. It is not proper. You can't criticize the decision of the Speaker . This is the decision I have taken. Please sit down. You will come in a different form. How can you protest on my decision? You cannot protest. Please sit down. You are not serious about running this house. You do not want question hour. You want to disturb the house. This cannot be tolerated. You cannot waste the time of the house.

(అంతరాయం)

ఉ. 9.10

(ప్రతిపక్షపార్టీ సభ్యులు వారి, వారి అభ్యంతరాలు, నిరసనలు తెలియజేశారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: చిరంజీవి గారు, మీ అభిప్రాయాన్ని తెలియజేయండి. Let me know, how do we go ahead. What do we do at such a situation?

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి): థ్యాంక్యు సార్, నిజంగా చాలా దురదృష్టమనిపిస్తుంది నాకు. ఎందుకంటె, అసలైన ప్రజా సమస్యలు ప్రక్కన పెట్టి , దాని ఏ రకంగా ఈరోజున ప్రజల అటెన్షన్‌ను గ్రాబ్ చేయాలని తప్ప, ప్రజా సమస్యలను ఏ విధంగా తీర్చాలనే విషయానికి సభ్యులు ప్రాధాన్యతను సభలో ఇవ్వడం లేదు. ఎందుకంటే, క్వశ్చన్ అవర్ మొదలవడానికి ముందు వారి ఇష్టం. ప్రొటెస్ట్ చేయవచ్చు, సభ్యులు సభ నుండి వెలుపలకు వెళ్లవచ్చు, ఇంకా ఏమైనా వారి ఇష్ట ప్రకారం నడచుకోవచ్చు. కానీ, సభలో క్వశ్చన్ అవర్ స్టార్ట్ అయిన తరువాత, ఇలాంటి ప్రొటెస్ట్‌లు వుండకూడదని అటువైపు వారు చెబుతున్నారు. రూల్ నెంబర్ 66 గురించి కూడా ప్రక్కన వున్నటువంటి గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా తెలియజేస్తున్నారు. ఆ విషయం తెలిసి కూడా క్వశ్చన్ అవర్‌లో ప్రొటెస్ట్ చేయడమనేది ఇక్కడ జరుగుతున్నది. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మనమందరం కలిసి ఒక నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయానికి విలువనివ్వాలి.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం చిరంజీవి గారు, There is no protest on Speaker's decision. Let us be very clear. Rajender garu I want your advise. చిరంజీవి గారు మీరు కంప్లీట్ చేయండి.

శ్రీ కె. చిరంజీవి: అధ్యక్షా, ప్రతి సభ్యుడు సభకు ప్రజా సమస్యలను తీర్చేందుకే హాజరవుతున్నాడు. కాబట్టి బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మనం చర్చించుకున్నట్టుగా, షార్ట్ డిస్కషన్స్ గానీ లేకపోతే రూల్ 344 క్రింద ఏ అంశం మీదనైనా చర్చించుకోవాలని వారు అనుమతించినప్పుడు, మనం దానికి అవకాశం కల్పించాలి.

మిస్టర్ స్పీకర్: థ్యాంక్యు చిరంజీవి గారు, నెక్స్ట్ శ్రీ రాజేందర్ గారు, క్వశ్చన్ అవర్ చేయమంటారా? What do you want to do?

శ్రీ ఈటెల రాజేందర్: స్పీకర్ సార్, రూల్ పొజిషన్ ఎట్లా వున్నా, ఇష్యూస్ ప్రాధాన్యతను సంతరించు కున్న అంశాలు కాబట్టి ఖచ్చితంగా మీరు ఒక మాట అల్‌రెడి నాలుగవ తారీఖున చర్చిద్దామని చెప్పారు కాబట్టి ఆమాట మీరు సభలో చెబితే సరిపోతుంది. సభలో అడ్జార్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చిన సందర్భంగా ప్రతి సభ్యుడికి వారి యొక్క వ్యక్తిగత అభిప్రాయాన్ని చెప్పే అవకాశం ఒక్కొ నిమిషం కల్పించినట్లైతే బాగు టుందని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్: థ్యాంక్యు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు,

SRI AKBARUDDIN OWAISI : Mr. Speaker, Sir, The just and foremost important thing is before conducting the business of the House is , we had a B.A.C. meeting wherein we had decided which issues have to be taken up.

MR. SPEAKER: Who has decided? You have decided or I have decided?

SRI AKBARUDDIN OWAISI: All the political parties have decided. All the major political opposition parties, we are lucky enough, raised 3 issues for which I have objected also. I said that all the parties should get one issue. They got 3 issues.

(Interruptions)

The second issue which was to come for discussion was this issue. I do not want to hurt the sentiments of the Hon'ble Leader of the Opposition Party, he is a very senior Member, I think, he has sent very senior and responsible members to the B.A.C. meeting to represent his party. He was not there. The members who were representing the party have agreed upon.

(Interruptions)

I leave it for their wisdom. The second issue was Adjournment Motion. Any Motion which is admitted by the Hon'ble Speaker only, for that we can lodge our protest. When it is dismissed, where is the question of protest. We should not waste the time of the House.

మిస్టర్ స్పీకర్: శ్రీ జి. మల్లేష్ గారు,

శ్రీ జి.మల్లేష్(బెల్లంపల్లి): అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టుకు సంబంధించినటువంటి ప్రాధాన్యత ఇక్కడ ఇరుప క్షాలకు కూడా సమానంగా వుండవలసిన అవసరమున్న సబ్జెక్టు. నేను అనుకుంటున్నదేమిటంటే, సుప్రీమ్ కోర్టు డైరెక్షన్స్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించినటువంటి తీరు అనుకూలంగా వున్నప్పటికైనా, హౌస్‌లో ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవడానికి చొరవ ప్రదర్శించవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం పైన వుందని నా అభిప్రాయం. ఇక్కడ జరిగేటటువంటి ప్రొటెస్ట్ విషయంలో సభాపతిగా మీకు రిజెక్ట్ చేసేటటువంటి అధికారం వున్నది. అయితే, ప్రొటెస్ట్ చేసేటటువంటి సందర్భంలో ప్రభుత్వం వైపున కూడా సానుకూల స్పందన వుండినట్లైతే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు మల్లేష్ గారు, You have to understand one thing. You want to appraise me of the rules position to you. Please sit down.

శ్రీ జి. మల్లేష్: ప్రధాన బాధ్యత హౌస్‌లో ప్రధానంగా రైజ్ అయ్యేటటువంటి విషయాలు, రాష్ట్రాన్ని కాపాడేటటువంటి బాధ్యత ప్రభుత్వం పైన వుంటుంది. ప్రభుత్వ స్పందన అనుకూలంగా వుంటే దానిపై స్పందించవలసి వుంటుంది. సరిగా స్పందించడంలేదనే ఆవేదనతోటి గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకుడు స్పందిస్తుండమనేది ప్రస్తుతం జరుగుతోంది. ఆయన తప్పు కాదు. అందువల్ల తమరు ప్రభుత్వం నుండి రాబట్టవలసిన సమాధానాన్ని ప్రభుత్వం వైపు నుండి రాబట్టండి. ప్రభుత్వం ఆ ఇష్యూ మీద అనుకూలంగా వున్నప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తోంది.

మిస్టర్ స్పీకర్: శ్రీ జి.కిషన్ రెడ్డి గారు,

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, నిన్న పార్లమెంటులో కూడా ప్రతిపక్షపార్టీలు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెడితే, అందుకు గౌరవ లోక్‌సభ స్పీకర్ గారు ఈరోజు చర్చకు అంగీకరించారు. కాబట్టి మనదగ్గర కూడా వున్నటువంటి అంశానికి సంబంధించిన ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని...........

మిస్టర్ స్పీకర్: నేను రిజెక్ట్ చేశాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఒక్క నిమిషం, మీరు రిజెక్ట్ చేసిన మాట వాస్తవమే. ప్రశ్నోత్తరాల సమయం తరువాత నైనా సరే, ఎందుకంటే ఈ అంశంపై గత ఐదు సంవత్సరాల కాలం నుండి శాసన సభలో చర్చ జరుగుతున్నప్పటికీ కూడా మన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని చెప్పినప్పటికీ కూడా సరే అటువైపు మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తూ పోతోంది కాబట్టి, ఈ అంశం చాలా తీవ్రమైనదిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకోవాల్సి వుంది కాబట్టి, ఈ అంశాన్ని ప్రశ్నోత్తరాల సమయం తరువాతనైనా సరే చర్చకు సభ చేపట్టే ఆలోచన చేసినట్లైతే బాగుంటుందని నేను నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ నాదేండ్ల మనోహర్ గారు,

SRI NADENDLA MANOHAR(Tenali): Mr. Speaker Sir, I request the Hon'ble Members to go through the Rules before criticizing me on this. I wish to bring to your kind notice, Kaul and Shakdar, Page no.679. " …If the Speaker is satisfied t hat the matter ought to be raised is very urgent and if it is sufficient importance, the matter so raised even in the House at the early date, he admits the notice. In case, the early opportunity even otherwise available for discussion of the matter in question, the Speaker may disallow the notice" It is very clear, the matter is listed for orders. It has been already cleared in the B.A.C. The Speaker completely has the authority to disallow the adjournment motion. It has already been listed for discussion.

MR.SPEAKER: Mr.Ashok Gajapathi Raju Garu, Do you want to say anything?

SRI P. ASHOK GAJAPATHIRAJU(Vizianagaram): I You are pleased to invite us to the B.A.C. wherein we have discussed lot of issues. Some how, those issues were

expected with some modifications and some without modifications. It is your prerogative. It is the prerogative of the Opposition, in their wisdom, whenever they feel that an issue requires attention, you might disallow it. You have disallowed this issue. We have our democratic right to protest.

MR.SPEAKER: Protest on what grounds?

SRI P.ASHOK GAJAPATHI RAJU: You hear their grounds.

MR.SPEAKER: That is why, on hearing only, I rejected their protest.

MR. P. ASKOK GAJAPATHI RAJU : One thing I want to make it very very clear Sir. We have made certain request in the BAC. It is not as if that we have not made the request. We have requested you on prices, inter state water problem and illegal construction by Maharashtra, Karnataka and Orissa, we have asked you about Electricity problems which you did not agree, emphasise on drinking water and fodder and we had asked about our colleague Mr. T.V. Rama Rao . What is the attitude that we all have to adopt? Or are the Ruling Party going to dictate when the Opposition is giving protest? Or are they want antique opposition only ? No Speaker in the World protests allowed to be done.

(interruptions)

What is agitating in their minds is the question. At this time,. the way the things are happening.

(interruptions)

and the constraints that we are facing in the House, particularly the attitude of the Government is generating the problems.

MR.SPEAKER : I want to make it amply clear . My decision or decisions are nothing to do with the Government.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Allow me to complete .

MR.SPEAKER : I don't want to allow you. What are you talking? Yes finish it.

(Interruptions)

One minute. We are going to the Question Hour.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Sir, In this House itself, we have got very long hours, our timings are cut short and evening sessions have gone. In the very B.A.C. I would like to bring it to your kind notice, we have to take it only after the general discussion on the budget and these issues will not get the attention of the demands I like to bring to your kind notice that the Hon'ble Leader of the House was there and here the other senior Member questioned whether I have authority of my party to talk and you have allowed it to go on record.

(Interruptions)

Sir, on one side we have a Government which is not responsive, on the other side our right to even protest and walk-out which is accepted as a democratic practice throughout the country is denied Sir.

MR. SPEAKER ; I will appraise you of the rules. Please sit down.

SRI P. ASHOK GAJAPATHI RAJU : It is not only you that has to respond here, the Government has to respond. The issues have to be addressed. The right of the Opposition has to be protected.

MR.SPEAKER : Thank you. Mr. Ranga Reddy, please give your opinion.

ఉ.9.20

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడా):అధ్యక్షా, బిఎసిలో నిర్ణయించేటప్పుడు అధిక ధరలు తరువాత ప్రాజెక్టుల విషయాన్ని అనుకోవడం జరిగింది. ఇప్పుడు మీకు సర్వాధికారాలు వుంటాయి. తరువాత పైన నిర్మాణం చేస్తునటువంటి ప్రాజెక్టుల విషయంలో ఎవ్వరికి వేరే ఆలోచన ఉండవలసిన పనిలేదు. అధికారపక్షం కాని ప్రతి పక్షాలు కాని అందరి ఇంటరెస్టు ఏమంటే స్టేట్ ఇంటరెస్టు . ఈ నెల 30 తారీఖున సిడబ్ల్యుసి వాళ్లు రిపోర్టు ఇవ్వబోతున్నారు. కాబట్టి ప్రభుత్వం వైపు నుంచి చొరవ తీసుకొని సమస్యను ముందుకు తీసుకురండి, దానిపైన చర్చ పెట్టండి. తరువాత అఖిలపక్షాన్ని కూడా 30 తారీఖు లోపల ఢిల్లీకి తీసుకొనిపోయేటటువంటి ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మంచి పేరు వస్తుంది. దీని ప్రాధాన్యతను అర్థం చేసుకొని మీరు ఇప్పుడు అంటే ఇప్పుడు కాకున్న కూడా మీరు రేపు కాని..........................

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డిగారు సబ్జక్టు ప్రాధాన్యత గురించి ఎవరు మాట్లాడడం లేదు. నేను రిజక్టు చేసిన ఎడ్జర్నమెంటు మోషన్ గురించి ఇప్పుడు చర్చ జరుగుతున్నది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: ఎడ్జర్న్మెంటు మోషన్ అనేది ఒక్కొకరం ఒక్కొక సమస్యపైన ఇచ్చాము. మీరు ఈ విషయంలో ఫస్టు దీనిని టేకప్ చేస్తామని తెలియచేయండి. దీనిని వదిలివేసి క్వొశ్చన్ అవర్‌ల్లోకి పోతే మంచిది. మీరు నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇప్పుడు మన ముందు వున్న ఇస్యూ బాబ్లీ ఇస్యూ. అక్రమంగా నిర్మాణం చేస్తున్నటువంటి ప్రాజెక్టుల ఇస్యూ టేకప్ చేయాలా వద్దా అనేటటువంటిది ప్రక్కన పెడితే, అది మేము కాదనలేదు. ప్రభుత్వం కూడా అనుకోవడంలేదు. మన ముందు వున్న అంశం ఏమంటే బిజినెస్ ఎట్లా కండక్టు చేయాలనే దానిమీద మనం రూల్సు ఫ్రేమ్ చేసుకున్నాము. ఫస్టు అవర్ మీరు క్వశ్చన్ అవర్‌కు కేటాయించినారు. ఇది సాంప్రదాయంగా నడుస్తుంది. మీరు క్వశ్చన్ అవర్ స్టార్ట్ చేసిన తరువాత ఒకసారి స్పీకర్‌గారు రూలు 63 నోటీసును డిస్ఎలౌ చేసిన తరువాత నిరసన తెలియచేయడానికి అవకాశం ఇచ్చారని

అనుకోండి ఇకముందు క్వశ్చన్ అవర్ అనేది శాసన సభ చరిత్రలో వుండదని నేను ఇవాళ చెప్పదల్చుకున్నాను. బిజినెస్ ఛేంజి చేయించుకుందాము. ప్రతిరోజు నిరసన తెలియచేస్తూ మాట్లాడుతూవుంటే గవర్నమెంటు ఆన్సర్ చేస్తుంది. మేము రెడీగా వున్నాము. ప్రొసీజరు సంగతి మనందరం కూర్చొని తయారు చేసుకున్నాము. ఈ క్వశ్చన్ అవర్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది మెంబర్సుకు సంబంధించినది. మీరు నిరసన తెలియచేస్తారు, ఇంకో విషయం మీద అన్ని పార్టీలు చేస్తాయి, చేస్తే ఫస్టు క్వశ్చన్ అవర్ అనేది ఇక రాష్ట్ర చరిత్రలో శాసన సభలో క్వశ్చన్ అవర్ అనేది ఉండదు. అందుచేత మేము అంటున్నది ఏమిటంటే క్వశ్చన్ అవర్ ప్రొటెక్టు చేయబడాలి. ఈ ఇస్యూ ప్రాధాన్యత ఇంకోరకంగా తీసుకోండి. మీరు ఎలా ఎలా చేస్తారో చేయండి. ప్రభుత్వం డిస్కషన్ చేయడానికి సిద్ధంగా వుంది. అందుచేత మీరు క్వశ్చన్ అవర్ కాపాడాలని కోరుతున్నాను.

MR. SPEAKER;- I think we have spent nearly one hour on this issue. It is very clear that you do not require any clarification. Once the Speaker has taken a decision that is final. There cannot be any criticism on that. It is what is in the Rules. That has to be followed by every one. That is final. Let us go to the Question Hour

(Interruptions from Sri G. Muddukrishnama Naidu)

MR.SPEAKER : I have made it very clear. I will not allow the protest

(Interruptions)
(T.D.P. Members stood in their seats with placards 'stop Babli Project works')
( Congress Member stood in their seats showing 'Question Hour' papers.)

MR.SPEAKER : There are two issues, I would like to bring to your notice. Page No.120 of Practice and Procedure of Parliament by M.N.Kaul and S.L.Shakdher "A Speaker's Rulings, as already stated, cannot be questioned except on a substantive motion. A Member who protests against the Ruling of the Speaker, commits Contempt of the House and the Speaker. The Speaker's decision is equally binding whether given in the House or on a Departmental file." This is the position. Adjournment Motion has got nothing to do with the Government. It is the Speaker who has rejected. So it is the final ruling. Lot of rulings are there. Please follow the rulings. That is enough.
ఉ.9.30

(Repeated interruptions from Telugu Desam Party Benches)
I do not expect this to happen. I do not allow this sort of protest. As far as I hold the Office of the Speaker, I do not allow these sort of protests to take place. Kindly resume your respective seats. Next question please.

SRI NARA CHANDRABAU NAIDU: Sir, kindly provide me one minute. I would like to speak on this.

MR. SPEAKER : You can speak, but no protest on this.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మేము మీ యొక్క రూలింగ్‌ను క్వశ్చన్ చేయడం లేదు. కాని ఇక్కడ మిమ్మల్ని రెక్వెస్ట్ చేయడం ఏమిటంటే ఇది చాలా ముఖ్యమైన సమస్య కాబట్టి ఇప్పుడే కిషన్ రెడ్డి

గారు, రంగారెడ్డి గారు అందరం చెప్పాం. పార్లమెంట్‌లో నిన్న కూడా అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇస్తే నెక్స్ట్ డే ఆ సబ్జెక్ట్‌ను వేరే రూల్ క్రింద తీసుకొని డిస్‌కస్ చేశారు. కాబట్టి అధ్యక్షా, మిమ్మల్ని కోరేదేమిటంటే మీ అథారిటీని మేము ఎప్పుడు ఛాలేంజ్ చేయడం లేదు. At the same time ప్రజా ప్రాముఖ్యత వున్న చాలా ముఖ్యమైన అంశం ఇది. 30వ తారీఖున సిడబ్ల్యుసి వారు ఒక రిపోర్టు ఇస్తున్నారు. మనందరం కలిసి యునైటెడ్‌గా, సమైక్యంగా దీని పైన పోరాడితే తప్ప మనకు న్యాయం జరుగదు. ఇప్పటికే మనం ఎంతో దెబ్బతిన్నాం. ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాం, కనీసం రేపు పెట్టమనండి. ఎందుకు మీకు ఇంత మొండిపట్టుదల ఇది ముఖ్యమైనదా కాదా? ముఖ్యమైనదైతే రేపు పెట్టమనండి. దయచేసి స్పందించండి.

MR. SPEAKER: I already gave a ruling and you can not question that. I have already decided on that. You should not speak on that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. We are requesting the Government. ముఖ్యమంత్రి గారిని, మంత్రులను we are only requesting. ~~ఈ~~ రోజు కాకపోతే రేపు పెట్టండి. వేరే స్టేట్‌మెంట్ పెట్టండి. మేము డిస్‌కస్ చేస్తాం. టోటల్‌గా సహకరిస్తాం. దయచేసి కోఆపరేట్ చేయండి.

MR. SPEAKER : Next question.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

## ఎంసెట్‌లో ఇంటర్మీడియేట్ మార్కులకు వెయిటేజి

ప్రశ్న నెం. 22(270)

డా. ఎస్. శైలజానాథ్(సింగనమల) - గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐ ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఇంటర్మీడియేట్‌లో పొందిన మార్కులకు వేయిటేజిని ఇస్తున్నందువల్ల గ్రామీణ ప్రాంతాలోని జూనియర్ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఎంసెట్ పరీక్షలలో భారీగా నష్టపోతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) వేయిటేజి పద్ధతిని ప్రవేశపెట్టిన తర్వాత ఎంసెట్ లో అర్హత పొందిన పట్టణ, గ్రామీణ విద్యార్థుల దామాషా వివరాలు ఏమిటి?

ఇ) వేయిటేజి విధానాన్ని సమీక్షించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా?

**న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐ ల శాఖ మాత్యులు (శ్రీ ఎం. వెంకటరమణారావు):**

అ) లేదండీ.

ఆ) సమాచారాన్ని కోరుతూ అట్టి అంశాన్ని ఎంసెట్ దరఖాస్తు ఫారంలో చేర్చనందున, ఈ వివరాలు అందుబాటులో లేవు.

ఇ) అవునండీ.

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, ఈ ప్రశ్నను కొద్దిగా పరిశీలించమని కోరుతున్నాను. ఈ రోజు వున్న ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో భారీగా డబ్బులతో ముడిపడి వున్న ఈ రోజులలో గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులు ఈ కార్పొరేట్ కాలేజీలతో పోటీపడ లేకుండా వున్న వాస్తవం అందరికి తెలుసు. పోటీ పరీక్షలలో పాల్గొనలేకపోవడం, ఇంటర్ మార్కులకు వెయిటేజ్ రావడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు ప్రత్యేకించి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. నేను నా నియోజక వర్గానికి, పక్క నియోజక వర్గానికి వెళ్లడం జరిగింది. ఈసారి చాలా మందికి ఇంజనీరింగ్ కాలేజీలలోకి పోవడం తప్ప, మెడికల్ కాలేజీలలో ఏ మాత్రం సీట్ల దగ్గరికి పోని పరిస్థితి గమనించాం. నా రెక్వెస్ట్ ఒకటే, మంత్రి గారు "బి" ప్రశ్నకు సమాధానం చెబుతూ ఎంసెట్ దరఖాస్తులో లేదుకనుక. ఆ వివరాలు అందుబాటులో లేవు అని చెప్పడం జరిగింది. ఒక మౌలికమైన మార్పు జరగేటప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వుంటే బాగుండేది. అదేవిధంగా ఫలితాలను విశ్లేషించి వుంటే బాగుండేది. ఇప్పటికైనా ఆలోచించమని కోరుతున్నాను. ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల యొక్క భవిష్యత్తు గురించి ఆలోచించమని కోరుతున్నాను. ఈ పోటీ ప్రపంచంలో ఈ రోజున రూరల్ పూర్ గాని, రూరల్ ఛిల్డ్రన్ గాని మార్జినలైజ్ అయిపోతున్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు కూడా తమ ఆస్తిపాస్తులను ఖర్చు పెట్టి, అప్పులు చేసి బయట పిల్లలను చదివించే పరిస్థితి వుంది. ముఖ్యమంత్రి గారు ఫీజ్ రియంబర్స్‌మెంట్ ఇస్తున్న ఈ నేపథ్యంలో కూడా అది గొప్ప విషయం అయినప్పటికి ప్రైవేట్ కళాశాలలలో పెద్దఎత్తున డబ్బులు కొట్టివేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొని

వస్తున్నాను. నా రిక్వెస్ట్ ఒకటే మంత్రి గారు, ప్రభుత్వం ఆలోచించాలి. గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదివిన విద్యార్థులకు వెయిటేజ్ గాని, రిజర్వేషన్లు గాని ఇచ్చే అవకాశాన్ని పరిశీలించమని నేను కోరుతున్నాను. ఒక చక్కటి ఉదాహరణ నేను మొన్న చూశాను. మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పోరేట్ స్కూళ్ల విద్య పేద వారికి అందుబాటులోకి తెచ్చిన ఆ పథకం క్రింద చక్కగా సీట్లు పెరిగినాయి. మొత్తం ఎస్సి విద్యార్థులు ఇళ్ల వద్ద చదువుకున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 50 శాతం సీట్లు, ఎస్సి హాస్టల్స్‌లో వున్న విద్యార్థులకు 20 శాతం సీట్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులకు 15 శాతం సీట్లు, టౌన్‌లలో చదివిన వారికి 10 శాతం. ఒక రేషనల్‌గా డివైడ్ చేస్తే, ఆ విధంగా గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న రైతాంగ పిల్లలు, రైతు కూలీల పిల్లలు భవిష్యత్తులో డాక్టర్లుగాను, ఇంజనీర్లుగాను మారే అవకాశం ఎక్కువ వుంటుంది. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించమని కోరుతున్నాను.

**శ్రీ ఎం. వెంకటరమణారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన అంశాలలో ఈ వెయిటేజ్ విధానం ప్రవేశపెట్టడం వలన గ్రామీణ వ్యవస్థలో వున్నటువంటి ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలలలో చదువుతున్న ఇంటర్మీడియేట్ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం వ్యక్త పరచడమైనది. ఈ వెయిటేజ్ సిస్టమ్ ప్రవేశపెట్టాలనే ఆలోచన 1995వ సంవత్సరంలోనే వచ్చింది. అప్పుడు వున్నటువంటి రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ దయానందం ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియేట్‌కు, ఎంసెట్‌కు వ్యత్యాసం పెరుగుతుంది. రానున్న రోజులలో ఈ ఎంసెట్ విలువ పడిపోయి ప్రతి విద్యార్థి మొత్తం కార్పోరేట్ సెక్టార్ మొత్తం కూడా ఇంటర్మీడియేట్ ప్రాధాన్యత తగ్గించుకుంటూ వస్తున్నారు. ఎంసెట్ ప్రాధాన్యత పెంచుకుంటూ వెళ్లుతున్నారు. కాబట్టి రానున్న రోజులలో ఈ ఇంటర్మీడియేట్ వ్యవస్థ యొక్క మనుగడను కాపాడాలంటే తప్పనిసరిగా ఈ వేయిటేజ్ సిస్టమ్‌ను తీసుకొని రావాలని చెప్పి 1995వ సంవత్సరంలోనే ఆనాటి ప్రభుత్వం ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ**

**క్షేత్ర స్థాయిలో డిఫరెంట్ ఏరియాలలో రీజియన్ వైజ్‌గా, డిస్ట్రిక్ట్ వైజ్‌గా, ఏరియావైజ్‌గా నంబర్ ఆఫ్ సిటింగ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల నుంచి కానివ్వండి, ఉపాధ్యాయుల నుంచి కానివ్వండి, అనేక రకాల మేధావుల ఆలోచనలను క్రోడీకరించి ఈ వేయిటేజ్ సిస్టమ్ ప్రవేశపెట్టాలనే ఆలోచన చేయడం జరిగింది. దానిలో భాగంగానే 2007వ సంవత్సరంలో ఆ కమిటీ గవర్నమెంట్‌కు ప్రపోజల్ చేయడం జరిగింది. అనాటి ముఖ్యమంత్రి గారి సమక్షంలో దీని మీద సమగ్రమైన నిర్ణయాలు తీసుకొని 2009-10**వ సంవత్సరం నుంచి ఈ వెయిటేజ్ సిస్టమ్‌ను 25 శాతం మార్కులతో ప్రవేశపెట్టడం ఆనాడే జరిగింది. గౌరవ సభ్యులు తెలియజేసినట్లు ఈ వెయిటేజ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టడం వలన అర్బన్ ఏరియాలలో, రూరల్ ఏరియాలలో వేరియేషన్ వుందని తెలియజేస్తున్నారు. ఇప్పుడు మాకు అందినటువంటి సమాచారం ప్రకారం ఆ విధమైన వేరియేషన్ అర్బన్ ఏరియాలలో గాని, రూరల్ ఏరియాలలో గాని ఎక్కడ ఈ ప్రస్తావన లేదు. ఉదాహరణగా చూసుకున్నట్లైతే ఆదిలాబాద్ జిల్లా దాదాపుగా టోటల్‌గా వెనుకబడిన ప్రాంతం. ఆ ప్రాంతంలో 1436 మంది ఈ సారి ఎంసెట్‌కు అపియర్ అయితే 1195 మంది క్వాలిఫై కావడం జరిగింది. అంటే దాదాపు 83.21 శాతం వారు ఎంసెట్‌లో పాసు కావడం జరిగింది. 3,097 హైఎస్ట్ ర్యాంక్ ఆ జిల్లాలో రావడం జరిగింది. అదేవిధంగా అనంతపురం జిల్లాలో 8326 ఈ సారి ఎంసెట్‌కు అపియర్ అయితే 6,022 మంది క్వాలీఫై కావడం జరిగింది. అనంతపురం జిల్లాకు 7వ ర్యాంక్ రావడం జరిగింది. అదేవిధంగా హైదరాబాదు జిల్లాలో 68,674 మంది పరీక్ష అపియర్ అయితే 55,000 మంది క్వాలీఫై కావడం జరిగింది. ఈ విధంగా అర్బన్ ఏరియాలలో గాని, రూరల్ ఏరియాలలో గాని వేరియేషన్ లేకుండా ఇందులో సముచితంగా వస్తుంది. **కాబట్టి రూరల్ సెక్టార్‌కు సంబంధించిన ప్రస్తావన దాంట్లో లేదు. గౌరవ సభ్యులు ఏ విధమైన అపోహ పెట్టుకోవాల్సిన**

**అవసరం లేకుండా ఈ సీట్లలో ఏ విధమైన అన్యాయం అయినా జరిగి వుంటే మా దృష్టికి తీసుకొని వస్తే తప్పనిసరిగా పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను.**

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, నాది సూటీగా ఒకే ఒక ప్రశ్న. నేను అడుగుతున్నది పూర్తిగా గ్రామీణ ప్రాంతములోని విద్యార్థులకు న్యాయం చేయాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతములోని ప్రజానీకానికి మీరు దేవునిలాగా వున్నారు. వారి భవిష్యత్తు కాపాడే రక్షకులుగా వున్నారు. వాళ్ల భవిష్యత్తును కాపాడడానికి ఆలోచించమని కోరుతున్నాను.

(అంతరాయం )

ఇప్పటికే ఏజీబీయస్సీకి రూరల్ కోటా ఒకటి వుంది. హార్టికల్చర్‌కు కూడా కోటా వుంది. కర్ణాటక రాష్ట్రములో కూడా రూరల్ విద్యార్థులకు రిజర్వేషన్ సౌకర్యం వుంది. కాబట్టి ఈ రోజున మారిన, మారుతున్న సామాజిక పరిస్థితులలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లడానికి ప్రత్యేకించి ఇంజనీర్లుగా, డాక్టర్లుగా మారడానికి ముఖ్యమంత్రి గారు ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.
ఉ..9.40

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, మీరు ఎగ్జామిన్ చేస్తారా? ఎగ్జామిన్ చేయండి.

శ్రీ ఎం. వెంకట రమణారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియచేసినట్లు మేము ఎగ్జామిన్ చేస్తాం.

MR. SPEAKER: There is a slight change in the order of questions. Next, instead of Question No.23 (363) Question No.24 (450) may be taken up. This is in response to the request made by Hon'ble Minister for Finance and Legislative Affairs. He requested that he has to go to Legislative Council and his presence required over there.

## రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో ఎన్.టి.పి.సి. నిర్మాణానికి భూసేకరణ

ప్రశ్న నెం.**24(450)**

**సర్వశ్రీ కె. ఎస్. రత్నం(చేవెళ్ల), కె. హరీశ్వర్ రెడ్డి(పరిగి), మంచిరెడ్డి కిషన్‌రెడ్డి(ఇబ్రహీంపట్నం), పి. మహేందర్ రెడ్డి(తాండూరు), టి.ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్)** – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) రంగారెడ్డి జిల్లా , శంకర్‌పల్లి గ్రామంలోని ఎన్.టి.పి.సి కోసం సేకరించిన వ్యవసాయ భూమి విస్తీర్ణమెంత?
(ఆ) ఏ వ్యక్తులకు భూమిని స్వాధీనపరిచారు?
(ఇ) సదరు భూమిలో ఎన్.టి.పి.సి. ఏదైనా నిర్మాణాన్ని చేపట్టిందా? అయితే ఆ వివరాలేమిటి?

(ఈ) ఎన్.టి.పి.సి.ని మరో ప్రాంతానికి తరలించినందున ఆ భూమిని ప్రభుత్వం రైతులకు అప్పగిస్తుందా?

**ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి( ముఖ్యమంత్రిగారి తరపున ) (శ్రీ కె.రోశయ్య ) :**

అ. 226 ఎకరాల 06 గుంటల విస్తీర్ణం గల పట్టాభూమిని సేకరించడమయింది.

ఆ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు (ప్రస్తుత ఎపిజెన్‌కో), దర్యాప్తు విభాగం – II, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఆ భూమిని అప్పగించడమయింది.

ఇ. లేదండీ.

ఈ. లేదండీ.

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు సింగిల్ సప్లిమెంటరీకి వచ్చామండి. కావున రత్నం గారు కాని లేక హరీశ్వర్ రెడ్డి గారు కానీ ఎవరో ఒకరు మాట్లాడండి.

శ్రీ కె.ఎస్.రత్నంః అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలంలో ఎకరం, అర ఎకరం భూమి కలిగిన సుమారు 507 మంది ఎస్సీ, ఎస్టీ రైతులు ఉన్నారు. 200 కుటుంబాలు నివసిస్తున్న ఆ ప్రాంతంలో ఎన్.టి.పి.సి నిర్మాణం కొరకు భూసేకరణ చేయడం జరిగింది. భూసేకరణ చేసిన తర్వాత రైతులకు ఇంతవరకూ పేమెంట్ కూడా చేయలేదు. భూసేకరణ తర్వాత అక్కడ ప్రాజక్టు నిర్మాణం జరగలేదు. ప్రాజక్టు నిర్మాణం జరగలేదు కాబట్టి తిరిగి ఆ భూమిని పేద రైతులకు అప్పగిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి మా అభ్యర్థన. ముఖ్యమంత్రి గారు ఈ రోజున రాష్ట్రంలో అనేక మందికి భూములను పంచుతున్నారు. అటువంటి తరుణంలో వారు పేద ప్రజల భూములను తీసుకోవడం సమంజసం కాదు. అక్కడి రైతులందరూ భూములు కోల్పోయి నిరుపేదలై చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ విషయాన్ని ఆలోచించి పేద రైతుల భూములను తిరిగి వారికే ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా విన్నవిస్తున్నాం.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, 1993వ సంవత్సరంలో 1000 మెగావాట్ల గ్యాస్ బేస్డ్ థర్మల్ పవర్ స్టేషన్‌ను శంకర్‌పల్లిలో నిర్మించాలని భూసేకరణ చేయడం జరిగింది. అయితే దాని తర్వాత ఎన్.టి.పి.సి వారు తాము 650 మెగా వాట్ల నాఫ్తా బేస్డ్ హైదరాబాద్ మెట్రో కంబైన్డ్ సైకిల్ పవర్ ప్రాజక్టుకు నిర్మాణం చేపడతామని చెప్పిన కారణంగా, 1995 లో ఎన్.టి.పి.సి వారికి భూమిని ఇవ్వడం జరిగింది. నాఫ్తా బేస్డ్ పవర్ స్టేషన్‌ను నిర్మాణం చేసిన తర్వాత పవర్ మొత్తం మనకు ఇచ్చే కండిషన్ మీద ఆనాటి ప్రభుత్వం 1995 సంవత్సరంలో ఎన్.టి.పి.సి వారికి భూమిని ఇవ్వడం జరిగింది. ఈ ప్రాసెస్ అంతా విద్యుత్ సంస్కరణలకు ముందు అనగా, ఏ.పి.ఎస్.ఇ.బి. గా ఉన్నప్పుడు ఇవ్వడం జరిగింది కాబట్టి వారు ఎన్.టి.పి.సి కి కావలసిన రీతిలో 226 ఎకరాల 6 గుంటలను తేది. 08.12.1998న భూమి ఎక్వైర్ చేయడమయింది. ఏ.పి.ఎస్.ఇ.బి. వారి రిక్వెస్ట్ మేరకు రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు ఎక్వైర్ చేశారు. ఇదంతా ప్రైవేట్ ల్యాండే. భూసేకరణ అంతా అప్పుడున్నటు వంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇన్వెస్టిగేషన్ డివిజన్ – II ఏ.పి. జెన్‌కో కు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ల్యాండ్ ఎక్విజిషన్, రంగారెడ్డి జిల్లా, అడ్వాన్స్ పొసెషన్ ఇచ్చారు. దాని తర్వాత నాఫ్తా ధరలు చాలా వోలటైల్‌గా పైకి,

క్రిందకు వస్తున్నాయి కాబట్టి ఎన్.టి.పి.సి వారు ఈ ప్రాజక్టును టేకప్ చేయలేమని చెప్పారు. కాని, ఏ.పి.జెన్‌కో వారు 1400 మెగావాట్లు కలిగినటువంటి థర్మల్ పవర్ స్టేషన్‌ని నిర్మాణం చేస్తామని చెపితే, వారికి ఇవ్వడం జరిగింది. దాని తర్వాత ల్యాండ్ ఎక్విజిషన్ చేసినటువంటి రోజుల్లోనే 221 ఎకరాల పట్టా ల్యాండ్, 5 ఎకరాల 6 గుంటలు,ఇదంతా కూడా పట్టా ల్యాండ్, ఇవ్వడం జరిగింది. 221 ఎకరాలకుగాను మార్కెట్ వ్యాల్యూ ప్రకారంగా, ఎకరానికి రు. 20,000 చొప్పున, తేదిః 16-12-2000 న రూ.37,890 వారికి కన్సెంట్ అవార్డ్ ఇస్తే, దానికి గాను రూ.83,73,656 ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ దగ్గర డిపాజిట్ చేయడం జరిగింది. తర్వాత పట్టా ల్యాండ్ 5 ఎకరాల 6 గుంటలకు గాను, మార్కెట్ విలువ రు.30,000 చొప్పున కన్సెంట్ అవార్డు ప్రకారం, రూ.54,520 చొప్పున రూ.2,75,874, వెరసి మొత్తం రు.86,49,530 ని డిపాజిట్ చేయడం జరిగింది. అయితే టైటిల్ డీడ్ గురించి రైతులలో వారిలో వారికే పేచీలు వచ్చినందువల్ల ఆ వ్యవహారం కోర్టు పరిధిలోకి వెళ్లింది. అందువల్ల డబ్బును అప్పుడే ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ దగ్గర డిపాజిట్ చేయడం జరిగింది. సిటీ బాగా డెవలప్ అవుతోంది కావున ఫ్యూచర్‌లో కూడా గౌరవ మిత్రులు చెప్పినట్లుగా భూమిని తిరిగి రైతులకు ఇవ్వడానికి ఆస్కారం ఎక్కడా కనపడడం లేదు. అయినప్పటికీ కూడా దీనిని గవర్నమెంట్ చట్టపరంగా తీసుకుంది. ల్యాండ్ ఇచ్చిన రైతులు కూడా ఇష్టపూర్వకంగా ఇచ్చారు. భూముల సేకరణ విషయంలో రైతులపై ఎలాంటి వత్తిడి జరగలేదు. కన్సెంట్ అవార్డుతోనే ఇచ్చారు.

(శ్రీ కె.ఎస్.రత్నం మరియు శ్రీ పి. మహేందర్ రెడ్డిల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః రత్నం గారూ, ఇది సింగిల్ సప్లిమెంటరీ.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, వారు ప్రశ్న వేశారు. నేను సమాధానం చెపుతున్నాను. అది విన్న తర్వాత సందేహాలు ఉంటే ఎవరయినా ఒక ప్రశ్న వేయవచ్చు. నేను సమాధానం చెపుతున్నప్పుడు వారు మాట్లాడటం లేదా వారు ప్రశ్న వేస్తున్నప్పుడు మరొకరు మాట్లాడటం కాని సమజసం కాదు. ఈ అంశంలో సామాజిక అవసరాలకు సంబంధించిన అంశం ఇమిడి ఉంది కాబట్టి, భూమిని తిరిగి రైతులకు ఇచ్చే ఆలోచన కూడా లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః రత్నం గారూ, ఇది సింగిల్ సప్లిమెంటరీ. మీరు అడిగిన ప్రశ్నలన్నింటికీ మంత్రిగారు సమాధానాలు తెలిపారు. ప్లీజ్ మీరు కూర్చోండి. సమయం 9.30 అయిపోయిందనే, చాలా సీనియర్ ఎమ్.ఎల్.ఏ అయిన హరీశ్వర్ రెడ్డి గారు అడిగినా నేను పర్మిషన్ ఇవ్వలేదు. ఇది మంచి పద్ధతి కాదు. మీరు కూర్చోండి.

## నాగార్జున సాగర్ డ్యాం నుండి లీకేజి

ప్రశ్న నెం. **23 (363)**

**Sri J.Ranga Reddy -Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state :**

a) Whether the Government is aware of leakage of Nagarjuna Sagar Dam and the likely damage to the safety of the dam therefrom;
b) Whether any action has been taken and proposed to be taken to repair the same and

c) If so, the details thereof?

**Minister for Major Irrigation (SRI PONNALA LAXMAIAH):**

a) Yes Sir. It is seepage well within the permissible limits. There is no danger to the safety of dam.
b) Yes Sir.
c) The Government of Andhra Pradesh constituted "Dam Safety Review Panel" for Nagarjuna Sagar Project vide GO Rt. No.1107, dt. 26-12-2007. The Committee has given its recommendations in June, 2009, which is being implemented.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రత్నం గారూ, దయచేసి మీరు కూర్చోండి. మీరు అడిగిన ప్రశ్నలన్నింటికీ మంత్రిగారు కాంప్రెహెన్సివ్‌గా సమాధానం చెప్పారు. డబ్బు కోర్టులో ఉందని చెప్పారు. జెన్‌కో కు ఇస్తున్నామని చెప్పారు. రత్నం గారూ, మీరు దయచేసి కూర్చోండి.

ఉ.9.50

మిస్టర్ స్పీకర్ : రత్నం గారూ, please sit down.

( శ్రీ కె.ఎస్. రత్నం, శ్రీ ఈటెల రాజేందర్‌ల నుంచి అంతరాయం)

Ratnam garu, please sit down. It is not proper. 1993లో తీసుకున్నారని చెప్పారు మంత్రి గారు. మంత్రి గారు కౌన్సిల్‌కు వెళ్లిపోయారు. Please sit down. Question is over. Minister garu has already left for the Council. You send a representation to me. I will forward it to the Government.

(శ్రీ కె.ఎస్. రత్నం స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి వినతి పత్రం ఇచ్చారు.)

మిస్టర్ స్పీకర్ : ఇంకా ప్రిపేర్ చేసి ఇవ్వాలనుకుంటే, మిగిలిన జీవోలతో కలిపి రేపైనా నాకు ఇవ్వండి.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు అనేది దేశంలోనే ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు. మన రాష్ట్రానికైతే మరీ ముఖ్యమైన ప్రాజెక్టు. ఆనాడు నెహ్రూ గారు ఫౌండేషన్ వేయడానికి పోయిన పుడు ఈ ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా చూడాలని పేర్కొనడం జరిగింది. నేను అడిగిన దానికి గౌరవ మంత్రి గారిచ్చిన సమాధానం వినండి- అవునండీ, వూట కారడం అనుమతించదగ్గ పరిమితిలోనే వుంది. డ్యాం భద్రతకు ఎటువంటి ప్రమాదం లేదు అన్నారు. ఇది వాస్తవం కాదు సార్. మంత్రి గారు పోయి చూడాలి. నేను కూడా ఈ మధ్య పోయి చూసి వచ్చాను. లీకేజి అవుతోంది. అక్కడ ఉన్న టెక్నికల్ పర్సన్సు కూడా ఆందోళన చెందుతున్నారు. అయ్యా, మీరైనా వెళ్లి ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి తెలియజేయండి అని నా దృష్టికి తెచ్చారు. మంత్రి గారిచ్చిన సమాధానం వాస్తవం కాదు.

రెండవది, తేది 26-12-07న కమిటీ వేశామన్నారు. జీవో నెం.1107ను తీసుకు వచ్చి, దానికి సంబంధించిన డ్యామ్ సమీక్ష ప్యానల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. 2009వ సంవత్సరంలో రిపోర్టు ఇచ్చారని చెప్పారు. 2007లో కమిటీ వేస్తే 2009లో రిపోర్టు ఇచ్చారు. అంటే 2 సంవత్సరాల తర్వాత రిపోర్టు ఇస్తారా? మొత్తం పరిశీలిస్తే డ్యాం పొడవు 0.75 కి.మీ. ఉంటుంది. నేను స్వయంగా చూశాను, 580 వద్ద ఒక చోట,

560 వద్ద ఒక చోట లీకేజీలు అవుతున్నాయి, వాటర్ లెవెల్స్ ఒక్కొక్క చోట. రాయి మీద రాయి వేసి డ్యామ్ నిర్మాణం చేయడం జరిగింది ఆనాడు. దీనికి సంబంధించి సాంకేతిక నిపుణులు పరిశీలించి దీనికి తక్షణమే కావలసిన రిపేర్లు చేపట్టాలని, రిజర్వాయరు లోపల అఫార్సీ పెయింటింగ్ అనేది చేస్తే ప్రమాదం ఉండదని, లీకేజి ఉండదని ఎక్స్‌పర్ట్సు కమిటీ వాళ్లు పరిశీలించి చెప్పారు. దీనికి రెండు మూడు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. మరి ఈ రెండు మూడు కోట్లు ఖర్చు చేసి, దీనిని ఎందుకు చేయలేకపోయారో మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా సెంట్రల్ వాటర్ రిసోర్సెస్ సెంటర్ వారు కూడా పరిశీలించి, రిపేర్సు విషయం ఒక్కటే కాదు, దానికి ఉగ్రవాదుల నుంచి కూడా డేంజర్ ఉందని, దానికి కావలసిన సెక్యూరిటీని కూడా పెంచవలసిన అవసరం ఉందని చెప్పారు. సెక్యూరిటీ పరంగా చూస్తే దానికి ఎస్.పి.ఎఫ్. వారున్నారు. 125 మంది అవసరం ఉంటే, 70 మందిని మాత్రమే నియమించారు. వాళ్లే కాకుండా సెంట్రల్ పోలీసు వారిని కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. దీనితో బాటు కొన్ని కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. 30 సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని సిడబ్ల్యుసి విజిలెన్సు వారే కాక, మా జిల్లా పోలీసు విజిలెన్సు వారు కూడా చాలాసార్లు గవర్నమెంటుకు రిపోర్టు చేశారు. ఈ డ్యామ్‌ను కాపాడుకోవాలి. సెక్యూరిటీ తగిన విధంగా లేదు. వీడియో కెమేరాలు ఏర్పాటు చేయాలి – అని చెప్పినప్పటికీ కూడా అంత ముఖ్యమైన ప్రాజెక్టు విషయంలో సరైన శ్రద్ధ పెట్టడం లేదు. నా రిక్వెస్టు ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ సెషన్‌లోనే ఏదో ఒక రోజున ఈ సమస్య మీద సమావేశం పెట్టమని చెప్పండి. సెక్యూరిటీ పరంగానూ, రిపేర్ల పరంగానూ చాలా ప్రమాదాలున్నాయి. వారి లెవెల్లో సమావేశం జరిగి తగు చర్యలు తీసుకుంటే న్యాయం జరుగుతుంది. చాలా ఆందోళనగా వుంది. దయచేసి, దీని ప్రాధాన్యతను గుర్తించి, వెంటనే స్పందించి, తగు నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ సభలో నేనిచ్చిన సమాధానం వాస్తవం కాదంటున్నారు. దీనికి కారణాలు ఏమిటో వివరిస్తే బాగుంటుంది. సభలో నేనెప్పుడూ అవాస్తవ సమాధానాలు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : వాళ్లు క్వశ్చన్స్ అడుగుతారు. మీరు ఆన్సర్స్ ఇస్తారు. వాళ్లు ఆన్సర్స్ ఇవ్వరు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను చెప్పింది అవాస్తవం అంటే దానికి కారణాలు చూపించాలి. అవాస్తవాలు చెప్పాల్సిన అవసరం నాకు లేదు. నేను ఇప్పటికీ చెప్పిన దానికి కట్టుబడి ఉన్నాను. వివరాలు అందజేస్తున్నాను. ప్రజలకు తప్పుడు సమాచారం పోకుండా వుండటానికి నేను చెప్పేది వాస్తవం అని సభ దృష్టికి తెస్తున్నాను. దయచేసి అనుమతించాలని కోరుతున్నాను.

Leakage and seepage - they are two different things. సాధారణంగా seepage – there is an allowable limit in seepage conditions. 6 చదరపు మీటర్ల పరిధిలో ఒక నిముషానికి ఒక లీటరు సీపేజి – డ్యామ్‌లలో, రిజర్వాయర్లలో పర్మిసబుల్ లిమిట్. నాగార్జున సాగర్ డ్యాంలో ఇప్పటివరకూ అత్యంత ఎక్కువ రికార్డు నమోదు కాబడ్డది కేవలం 0.231 లీటర్స్ per minute per 6 sq.meters. అంటే పర్మిట్ చేసిన క్వాంటిటీకి మొత్తం మీద 20 శాతం లోబడే వుంది. ఇది గత 10 సంవత్సరాలుగా కొలత చేసిన తర్వాత నిర్ధారించిన విషయం. దీనితో ప్రభుత్వం సంతృప్తి చెందలేదు. అందుకే గతంలో డ్యాం సేఫ్టీ విషయంలో

తీసుకున్న అంశాలకు అనుగుణంగా మరింత శ్రద్ధ వహిస్తున్నది. 1985లో డ్యామ్ సేఫ్టీ సెల్‌ను ఒకదానిని ఎస్టాబ్లిష్ చేశారు.

ఉ.10.00

దానినే 1998వ సంవత్సరంలో 'డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్' గా రూపుమార్చి, రాష్ట్రంలోని డ్యామ్స్ యొక్క సేఫ్టీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలనే విషయాన్ని కూడా చేశాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత Dam Safety Committee ఒకటి, Panel Committee Experts for safety and review of Dams ఒకటి, Dam safety inspection teams ఒకటి, State safety Organization ఒకటి చేసి, వారి స్టాఫ్‌తో ఇన్స్‌పెక్షన్స్ చేసే పద్ధతిలో ఉందని తెలియజేస్తున్నాను. దీంట్లో భాగంగా రాష్ట్రంలో మొదటగా National Registry of large dams 2005న 180 డ్యామ్స్‌ని రాష్ట్రంలో గుర్తించారు. అందులో మేజర్ ఇరిగేషన్‌కి సబంధించినవి 16, మీడియం ఇరిగేషన్‌వి 8, మైనర్ ఇరిగేషన్‌వి 84. ఆ తరువాత 2008వ సంవత్సరంలో International Commission on Large Dams 330 డ్యామ్స్‌ని గుర్తిస్తే, మేజర్ ఇరిగేషన్‌లో 16, మీడియం ఇరిగేషన్‌లో 80, మైనర్ ఇరిగేషన్‌లో 234. అయితే ఈ స్టేట్ కమిటి సెక్రెటరీ స్థాయిలో ఒక కమిటిని ఏర్పాటు చేసి ఈ ఇన్స్‌పెక్షన్ టీమ్స్ స్టాఫ్ లెవల్స్ ఇవన్నీ పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకొంటున్నాము. ఇప్పటికే ఏడు సార్లు State Level Dam Safety Committee meeting జరిగింది. ఆగస్ట్ 2009న 8వ మీటింగ్ జరుపబడుతుంది. అదే విధంగా The panel of experts for safety and review of Dams was constituted in 2007. Mr. S.K. Das who was the former Chairman is now heading this Committee. ఈ కమిటి ఇప్పటికే ఐదు సార్లు సమావేశం జరిపింది. ఆగస్ట్‌లో ఆరవ సారి సమావేశం కాబోతోంది. ఇప్పటి వరకు ఇచ్చిన సూచనలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంతే కాకుండా, డ్యామ్ సేఫ్టీ ఇన్స్‌పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి దాదాపు ఈ సంవత్సరం 26 డ్యామ్‌లను, అంటే జూలై 2008 నుండి జూన్ 2009 వరకు 26 డ్యామ్ లను ఇన్స్‌పెక్షన్ చేయించడం జరిగింది. 2009-10 సంవత్సరం జూలై 2009 నుండి జూన్ 2010 నాటికి మరో 25 డ్యామ్స్‌ని.......

మిస్టర్ స్పీకర్ : Confine yourself to Nagarjunasagar సభ్యులకు ఉన్న కన్‌సర్న్‌ని sit with them and take it and send it for appropriate action.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రభుత్వం దీనిపైన అవాస్తవమైన సమాధానం చెపుతోందంటే, మొత్తం ప్రభుత్వం డ్యామ్‌ల విషయంలో ఏమిచేస్తోందో చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. మీకు ఆ అనుమానం అక్కర లేదు. ప్రభుత్వం సెక్యూరిటీ విషయంలో కానీ, లీకేజీ విషయంలో కానీ, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించడం లేదు. పూర్తి బాధ్యత తీసుకొంటోంది. దేనికి గతంలోనే డ్యామ్ సేఫ్ట యాక్ట్ కూడా కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపించాము. సెక్యూరిటీ విషయంలో సి.బి.సి.ఐ.డి.వంటి కేంద్ర సంస్థలు ఇచ్చిన సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, మీరు నియమించిన కమిటి వారు ఇచ్చిన నివేదికను అమలు చేయాలని కోరుతున్నాము. ఆ రిపోర్టుని మీ ముందు పెట్టమనండి. అప్పుడు మేము © ★★చెపుతున్నామా? వారు ★★ చెపుతున్నారా అన్నది దాన్నిబట్టే అర్థమౌతుంది. ఇప్పుడు మేము చెప్పాల్సిన పనిలేదు.

---

© Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్: ★★ అని అనరాదు. It is un-parliamentary. It will not go into record. ★★ అనేది అన్‌పార్లమెంటరి, దాన్ని వదిలేయండి. 'సత్య దూరం ' అన్న పదం ఉంది.

శ్రీ జె. రంగారెడ్డి : సెక్యూరిటీ పరంగా, రిపేర్ల పరంగా వారు ఇచ్చిన రిపోర్టులను ఏమాత్రం అమలు చేయడం లేదు. దాన్ని అమలు చేస్తారా?లేదా? చెప్పండి.

మిస్టర్ స్పీకర్: ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టుని మీరు అమలు చేస్తారా? లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :ఈ కమిటి శాశ్వతంగా, ఏమాత్రం సీపేజీ, లీకేజీలేకుండా ఉండే విధంగా చేయాల్సిన అంశాలపై స్పందించి సూచనలను చేసింది. ప్రస్తుతం 20 శాతం లోపు కూడా లేదు అనే విషయాన్ని నేను చెప్పాను. కమిటి ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా ప్రభుత్వం అమలు చేస్తుందన్న విషయంలో ఏ మాత్రం సందేహం అవసరం లేదు. అందుకే మేము చాలా జాగ్రత్తలు తీసుకొన్నాము. నాగార్జునసాగర్ ఆధునికీకరణలో భాగంగా రూ.115 కోట్లు డ్యామ్‌సేఫ్టీ పైన సెక్యూరిటీపైన ఖర్చు చేయడానికి ప్రతిపాదించడం జరిగింది. అవి అమల్లో ఉన్నాయి. ప్రత్యేక సూచనలు ఏ ప్యానల్ ఇచ్చినా, మా దృష్టికి వచ్చినాగాని వాటిని తీసుకోవడంలో మా ప్రభుత్వం వెనుకంజ వేయదు. అవి అమలు చేస్తాము.

MR.SPEAKER : Minister గారు - call them for a meeting in your Chamber.

## రాష్ట్రంలో నేరస్తుల కార్యకలాపాలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
2వ సమావేశం, 2009.

ప్రశ్న నెం. ~~407~~ 25

సర్వశ్రీ
జి.మల్లేష్,
వి.యాదగిరిరావు,
కె.సాంబశివరావు,
కుమారి బి.చంద్రవతి
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) ఇతర రాష్ట్రాలకు చెందిన సంఘటిత క్రిమినలు ముఠాలు రాష్ట్రంలో కిడ్నాపులు, బెదిరింపులు, హత్యలకు పాల్పడుతున్న మాట నిజమేనా; అయితే, ఆ వివరాలేమిటి;

ఆ) వారి కార్యకలాపాలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

సమాధానం
హోం శాఖ మంత్రి ( శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి )

అ) అవునండీ. ఇతర రాష్ట్రాలకు చెందిన "కొన్ని ముఠాలు" బెదిరించడం, కిడ్నాపింగ్ చేయడం, హత్యలు చేయడంలో ప్రమేయముండి మన రాష్ట్రంలో నేరాలను నడుపుతున్న, నేరాలను చేస్తున్న విషయం వాస్తవమే.

...2.,

**నమోదయిన సంఘటనలు ఈ క్రింది విధంగా వున్నాయి:**

| సంవత్సరం | ప్రమేయమున్న ముఠా | | | మొత్తం |
|---|---|---|---|---|
| | హత్య | కిడ్నాపింగ్ చేయడం | బెదిరింపులు చేయడం | |
| 2002 | 1 | --- | 3 | 4 |
| 2003 | --- | --- | 1 | 1 |
| 2004 | --- | --- | 2 | 2 |
| 2005 | --- | --- | --- | --- |
| 2006 | 1 | --- | 1 | 2 |
| 2007 | --- | --- | --- | --- |
| 2008 | 2 | --- | 1 | 3 |
| 2009, జూన్ వరకు | --- | --- | ---- | --- |
| మొత్తం | 4 | --- | 8 | 12 |

బి) రాష్ట్రంలో క్రిమినలు కార్యకలాపాలను అరికట్టడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమవుతున్నది.

1. పోలీసు స్టేషన్లు తమ సంబంధిత అధికార పరిధిలలో జాతీయ రాష్ట్ర రహదారి రోడ్లపై ముమ్మర రహదారి పెట్రోలింగును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాయి.

2. ముందు జాగ్రత్త చర్యలుగా అసాధారణ సమయాలలో యూనిటు అధికారులందరూ రహదారులపై క్రమం తప్పకుండా "వాహన తనిఖీ"లను నిర్వహిస్తున్నారు.

...3.,

3. అట్టి స్వభావం గల కేసులు నమోదయినపుడు సదరు కేసులో సంభావ్య ప్రమేయం గల ఇతర రాష్ట్రాల ముఠాలను పట్టుకోవడానికి సిఎస్‌పి/ఎస్ఎస్‌పి పర్యవేక్షణ క్రింద ప్రత్యేక బృందాలు ఏర్పాటవుతాయి.

4. హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సిఐడి కి ప్రత్యేక "బందిపోటు దొంగతనాల నిరోధక విభాగం" ఉన్నది. ఇది హత్యలు, కిడ్నాపు చేయడం, బందిపోటు దొంగతనం వంటి వాటిలో ప్రమేయమున్న అంతర్ రాష్ట్ర హింసాత్మక ఆస్తుల నేరాలకు పాల్పడుతున్న ముఠాలను అదుపులో పెడుతుంది.

5. యూనిటు అధికారులందరికీ అట్టి కదలికలపై నేర అప్రమత్తతల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇవ్వడమవుతున్నది.

6. అప్రమత్తతలతో సహా హింసాత్మక ఆస్తుల నేరాలకు పాల్పడుతున్న ముఠాల వివరాలను సిఐడి వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సిఐడిఏపి.జిఓవి.ఇన్ లో వుంచడమయింది.

(పై సమాధానం గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

**హోం (లీగల్.2) శాఖ,**

**యు.ఓ.నోటు నెం. 20761/న్యాయ.2/ఏ2/2009, తేది : 28.7.2009.**

శ్రీ జి. మల్లేష్ :అధ్యక్షా, అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలు, బందిపోటు దొంగలు జరుపుతున్న కార్యకలాపాలపై మేము ప్రధానమైన ప్రశ్న వేశాము. అయితే, అంతర్‌రాష్ట్ర ముఠాలకు సంబంధించిన అంశాలపై అడ్మిట్ అయినట్లు ఉంది.

హైదరాబాద్ నగరం లో సైతం ప్రజలకు రక్షణ లేని దుస్థితి, ఏర్పడింది. హోం శాఖ మంత్రి గారితో నేను స్వయంగా మాట్లాడాను. దిల్‌సుక్ నగర్ లో పట్టపగలు 11.30ని.లకు బ్యాంకు నుండి వచ్చి మోటర్‌సైకిల్‌పై పోతుంటే దొంగల ముఠా సినిమా ఫక్కీలో దాడి చేసి వారి నుండి డబ్బు ఎత్తుకు పోయిన సంఘటన జరిగింది.

మరో ప్రాంతంలో భార్య, భర్త కలిసి వెళుతుంటే భార్య వంటిపై ఉన్న నగలను దొంగలు దొంగిలించిన పరిస్థితి ఉంది. బందిపోటు, అంతర్ రాష్ట్రదొంగల ముఠాలు యదేచ్ఛగా దోపిడీలు జరుపుతున్నాయి. పోలీసు డిపార్ట్‌మెంట్ ఉన్నమాట వాస్తవమే. అంతా అయిపోయిన తరువాత పోలీసులు అక్కడ కనిపిస్తున్నారే తప్ప, ముందుజాగ్రత్త చర్యగా దోపిడీ దొంగతనాలను అరికట్టడానికి సంబంధించిన విషయంలో చర్యలు చేపట్టడం లేదు. వీటి విషయంలో ప్రభుత్వం మరిన్ని నిర్దిష్టమైన చర్యలు చేపట్టి, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉంది. ప్రజల మాన,ప్రాణాలకు రక్షణకల్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మల్లేష్ గారు మీరు అడిగిన ప్రశ్న ప్రకారంగానే ఇక్కడ ఉంది. డీవియేషన్ ఏమీ లేదు. మీ ఆఫీస్ నుండి వచ్చిన ప్రశ్నను నేను చూశాను. There is no deviation. మీరు ఏ ప్రశ్న అయితే ఇచ్చారో అదే అడ్మిట్ కావడం జరిగింది.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు అంతర్ రాష్ట్ర ముఠాలు పాల్పడుతున్న నేరాల వివరాలు అడగడం జరిగింది. 2000 నుండి 2008 సంవత్సరం వరకు చాలా కేసులు అటువంటివి పట్టుకోవడం జరిగింది. కొన్ని కేసుల్లో నిందితులను పట్టుకొని వారికి శిక్షలు కూడా పడేట్లు చేయడం జరిగింది. 2002వ సంవత్సరంలో విజయనగరం జిల్లాలోని చీపురుపల్లిలో ఒక కేసు నమోదైంది.దానికి శిక్ష వేయడం జరిగింది.
ఉ.10.10

2002 సంవత్సరంలో గరివిడి పోలీసు స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేయడం జరిగింది. దానికి కూడా నేరస్తులను గుర్తించి శిక్ష వేయడం జరిగింది. 2002 లో ఉత్తరాయ వలస పోలీసు స్టేషన్‌లో ఒక కేసును ఆ విధంగా అంతర్ రాష్ట్ర ముఠాలు చేస్తున్న దోపిడీలకింద నమోదు చేయడం జరిగింది. ఆ కేసు నడుస్తున్నది. అలాగే 2002 నాసా కేసు అధ్యక్షా, యిది హైదరాబాదు నగరంలోని సెంట్రల్ జోన్ పరిధిలో జరిగింది. దీనిలో కూడా ముద్దాయిని గుర్తించి శిక్ష వేయడం జరిగింది. ఆ విధంగా యిక్కడ 12 కేసులను గుర్తించడం జరిగింది. అన్ని కేసులలోనూ ముద్దాయిలను గుర్తించి శిక్ష వేయడం జరుగుతుంది. అంతర్ రాష్ట్రంగా ఎక్కడైనా యిలాంటి ముఠాలను గుర్తించినట్లైతే ఆ ముఠాలను అరెస్టు చేయడం జరుగుతున్నది. గౌరవ శాసన సభ్యులు చెప్పినట్లు రాష్ట్రంలో అక్కడక్కడా జరుగుతున్న, హైదరాబాదులో జరుగుతున్న కేసులను మెన్షన్ చేయడం జరిగింది. పోలీసు డిపార్టుమెంటు ఎక్కడైనా , ఎప్పుడైనా అప్రమత్తంగా వుంటూ, పోలీసు పెట్రోలింగ్ చేయడం గాని , వాహనాలు తనిఖీ చేయడం గాని చేస్తూ , అనుమానంగా వున్నప్పుడు ఆటోమేటిక్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది.

గౌరవ సభ్యులు చెప్పినట్లు గత సంవత్సరంతో పోలిస్తే చాలా వరకూ కేసుల పర్సెంటేజ్ తగ్గడం జరిగింది. ఉదాహరణకు మర్డర్సు క్రైమ్ రేటు తగ్గింది. 2008 జూన్ వరకు తీసుకుంటే 1400 మర్డర్ కేసులు నమోదు అవగా , 2009 లో యిదే జూన్ వరకూ తీసుకుంటే 1258 కేసులు నమోదు అయ్యాయి. అంటే గత సంవత్సరంతో పోలిస్తే 9 శాతం తగ్గుముఖం పట్టాయి. అదే విధంగా బందిపోటు దొంగతనాలను గురించి కూడా మెన్షన్ చేయడం జరిగింది. దానిని కూడా 2009 జూన్ వరకు తీసుకుంటే 39 బందిపోటు దొంగతనాలు జరిగినట్లు నమోదు కాగా, 2008లో 53 బందిపోటు దొంగతనాలకు జరిగాయి అంటే కొంతవరకూ పోయిన సంవత్సరంతో కంపేర్ చేస్తే, చాలా వరకూ ఈ దోపిడీలు 2009 లో 258 జూన్ వరకూ నమోదు అయితే 2008లో 291 కేసులు నమోదు అయ్యాయి. అంటే గత సంవత్సరంతో పోలిస్తే 11 శాతం తగ్గ

ముఖం పట్టాయి. ఆ విధంగా చిన్న చిన్న దొంగతనాలు కొంత కంపేర్ చేస్తే తగ్గు ముఖం పట్టడం జరిగింది. కాని ఎక్కడైనా ఇలాంటి కేసులు బుక్ అయినా కానీ ఇమీడియెట్‌గా డిపార్టుమెంటు యాక్ట్ చేయడం జరుగుతున్నది. పట్టుకుని, సంబంధిత ముద్దాయిలకు శిక్ష పడేట్లుగా పోలీసు శాఖ ప్రయత్నం చేస్తున్నది.

MR.SPEAKER: Question No.26(55) is postponed at the request of the Member.

## రాష్ట్రంలో నిరుద్యోగ యువత

ప్రశ్న నెం.27(402)

సర్వశ్రీ పయ్యావుల కేశవ్(ఉరవకొండ), రావుల చంద్ర శేఖర రెడ్డి(వనపర్తి), ఎం. లింగా రెడ్డి(పొద్దుటూరు), పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి), పి. సాయిరాజ్ (ఇచ్ఛాపురం) –గౌ. కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారా తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రస్తుతం చదువుకున్న నిరుద్యోగులు ఎంతమంది వున్నారు?

ఆ) ప్రతీ సంవత్సరం వివిధ విద్యా సంస్థలనుండి అర్హత పొందిన తర్వాత, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులు ఎంతమంది?

ఇ) రాష్ట్రంలో చదువుకున్న యువతకు ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలోఉద్యోగ అవకాశాలు తగ్గి పోతున్నా యన్న విషయం వాస్తవమేనా?

ఈ) ఆ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రి (శ్రీ రాంరెడ్డి వెంకట రెడ్డి) :**

అ) 31.5.2009 తేదీనాటికి 17,61,913 మంది రిజిస్టరైన,విద్యావంతులైన నిరుద్యోగులు వున్నారు.

ఆ) 31.5.2009 తేదీ నాటికి వివిధ విద్యా సంస్థల నుండి అర్హత పొంది ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థుల సంఖ్యను దిగువ పేర్కొనడమయింది.

| | | |
|---|---|---|
| 1. ప్రొఫెషనల్, ఎగ్జిక్యూటివ్ స్టాండర్డ్ | ... | 69,568 |
| 2. గ్రాడ్యుయేట్లు | ... | 2,70,929 |
| 3. ఇంటర్మీడియేటు | ... | 3,09,520 |
| 4. ఎస్ఎస్‌సి | ... | 6,32,791 |
| 5. డిప్లొమా | ... | 39,832 |
| 6. ఐటిఐ ట్రేడ్లు | ... | 1,58,512 |
| 7. బి.ఇడి | ... | 63,773 |
| 8. ఎస్‌జిబిటి/టిటిసి | ... | 9,888 |
| 9. స్టెనోగ్రఫీ | ... | 18,787 |
| 10. టైపురైటింగు | ... | 93,333 |
| 11. ఇతరులు | ... | 94,980 |

ఇ) అవునండీ. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి.అయితే, ప్రై వేటు రంగంలో ఆ పరిస్థితి లేదు.

ఈ) ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంది. అవి.

అ) ప్రభుత్వంలో 32,747 ఖాళీ పదవులను భర్తీ చేయడం .
ఆ) ప్రయివేటు రంగంలోఉపాధి అవకాశాలను కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి, ప్రోత్సాహక చర్యలను చేపట్టడం కోసం రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీని నెలకొల్పడం. ఇప్పటివరకు 7,35,403 మందికి ఉద్యోగాలు కల్పించడమైంది.
ఇ) ప్రయివేటు రంగంలో ఉపాధి అవకాశాలను పెంచేందుకు నిరుద్యోగ యువతకు,పాక్షిక నైపుణ్యంగలవ్యక్తులకు శిక్షణ యివ్వడానికి ప్రమాణిక ఉద్యోగులను పొందగల నైపుణ్యాల కార్యక్రమాన్ని అమలుపరచడం .
ఈ) రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో 42 కొత్త ఐటిఐలను నెలకొల్పడం .

ఉ) విదేశాలలో ఉపాధి కోసం ఓవర్‌సీస్ మాన్‌పవర్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్‌ను నెలకొల్పడం .

..........

శ్రీ పయ్యావుల కేశవ్ : క్వశ్చన్‌లోకి పోయేముందు చిన్న సబ్మిషన్ సార్. గతంలో ఈ హౌస్‌లో మనం సింగిల్ పర్సన్ సప్లిమెంటరీ విధానం పెట్టాము. ఎందుకంటే, ఒక చిన్న సబ్మిషన్ ఏమిటంటే –

MR.SPEAKER: Although I have been requesting for single supplementary, it is becoming singe person supplementary. You carry on. Ask 3-4 questions.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఛైర్ నుంచి మీరు డిసైడ్ చేస్తే బాగుంటుంది. లాటరీలో మా ఫేటూ ప్రజల ఫేటూ డిసైడ్ అయితే కష్టమవుతుంది సార్. డిబేట్‌కు ప్రిపేర్ అయి రాలేదు సార్.

మిస్టర్ స్పీకర్ : అందుకనే టైము వేస్టు చేయకూడదు.

శ్రీ పయ్యావుల కేశవ్ : మేము 20 క్వశ్చన్సు వేయడానికి సిద్ధంగా వున్నాము. ప్రాధాన్యత కలిగిన క్వశ్చన్.

మిస్టర్ స్పీకర్ : ప్రాధాన్యత వల్లనే నేను అన్ని సార్లు రిక్వెస్టు చేశాను హౌస్ టైము వేస్టు చేయవద్దని.

శ్రీ పయ్యావుల కేశవ్ : తప్పకుండానండి. నాకైతే 20 క్వశ్చన్సు ఉన్నాయి. నేను చదివేస్తాను. మంత్రి గారు చెప్పాలి.

MR.SPEAKER: House time is very important. Question hour is very important. Do not waste the time of the House.

శ్రీ పయ్యావుల కేశవ్ : హాఫ్ యాన్ అవర్ క్వశ్చన్ కింద, డిబేట్ కింద కన్వర్టు చేయండి సార్.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు కన్వర్టు చేసేది కాదు కానీ, you come in some other form, we will do that. I have already agreed for one issue to be posted for half an hour discussion. We can take it up on Friday if you want.

శ్రీ పయ్యావుల కేశవ్ : 30 % యూత్ ఉన్నారు సార్. చాలా మంచి మెసేజ్ వెడుతుంది. హౌస్‌లో మా గురించి డిస్కస్ చేశారు అనే భావన నిరుద్యోగులలో వస్తుంది. దయచేసి కన్వర్టు చేయండి.

మిస్టర్ స్పీకర్ : వెరీ ఇంపార్టెంట్ కేశవ్ గారూ. You should have such questions in short discussion but not in the question hour. I will allow only five questions.

శ్రీ పయ్యావుల కేశవ్ : నా రిక్వెస్ట్ ఒకటే సార్. Be considerate. ప్రధానంగా ఎంప్లాయిమెంటు గురించి మూడు విభాగాలున్నాయి. ఒకటి – ప్రభుత్వం, ప్రభుత్వ రంగం ; ఇండస్ట్రియల్ సెక్టార్; సర్వీస్ సెక్టార్. అన్నిటిలో కూడా ఆంధ్రరాష్ట్రం చాలా వెనకబడి వుంది. నేషనల్ యావరేజ్ కన్నా మనం చాలా తక్కు వలో వున్నాం. నేషనల్ లెవెల్ అనెంప్లాయిమెంటుకీ, మన లెవెల్ అనెంప్లాయిమెంట్‌కీ చాలా తేడా వుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలోనూ అన్నిటిలోనూ అదే కనిపిస్తోంది. ఈ రోజు పరిస్థితి ఏమిటంటే, సంవత్సరానికి దాదాపు ఇంజనీరింగు స్టూడెంట్సు ఇప్పటి దాకా గత 5 సంవత్సరాలుగా 7 లక్షల 50 వేల మంది, ఎంసిఎ స్టూడెంట్సు 2 లక్షల మంది, బికాం గ్రాడ్యుయేట్స్ 15 లక్షల మంది, ఎంబిఎ గ్రాడ్యుయేట్సు 1 లక్షా 25 వేల మంది, పాలిటెక్నిక్ స్టూడెంట్సు 1 లక్షా 75 వేల మంది, ఫార్మసీ స్టూడెంట్సు 50 వేల మంది – దాదాపు 28 లక్షల మంది ఇప్పటికి నిరుద్యోగులు వచ్చారు. కేవలం రిజిస్టరు అయినటువంటి నిరుద్యోగుల విషయం మంత్రి గారు చెప్పారు, ఓకె. డిఫరెన్సు ఉండవచ్చు. కాని ఒకటి మనం చూడాలి. ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన మాటలతో కోటి ఆశ లతో ఉద్యోగాల కోసం ఈ రోజు బైటకు వస్తే ఈ రోజు ఎక్కడికి వెళ్లినా నో వేకెన్సీ అనే బోర్డు ఉంటోంది. ఈ రోజు ఆఖరికి మనందరి దగ్గరికీ వస్తున్నారు సార్. ఇక్కడ ఏ ఎమ్మెల్యే దగ్గరకు మాకు ఉద్యోగం ఇప్పించమని రాలేదో అడగండి సార్. అంటే ఆత్మాభిమానాన్ని పక్కన పెట్టి, వాళ్లు చదువుకున్న చదువుకు వేరే మార్గం లేదన్న పరిస్థితులలో వారున్నపుడు వారికి ఉద్యోగాలు ఇప్పించవలసిన బాధ్యత మన మీద ఉంది సార్.

ఒకే ఒక్క ఎగ్జాంపుల్ మా జిల్లాకు చెందినది చెబుతాను సార్. ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం ఏ రకంగా అరచేతిలో వైకుంఠం చూపించింది. పదులు కాదు, వందలు కాదు, వేలు కాదు, లక్షలలో ఉద్యోగాలు – అదీ అనంతపురం జిల్లాలో అన్నారు. ఒక రహేజా దుస్తుల ప్రాజెక్టు ఈ రోజు ఓపెన్ చేస్తున్నాము, 350 ఎక రాలు ఇచ్చేశాము, 42 కోట్ల రూపాయల బెనిఫిట్ సార్. ఇవ్వాల్సిన ఉద్యోగాలు 50 వేలు. ఇచ్చింది ఒకటి కూడా లేదు. అనంతపూర్ ఎగ్జాంపుల్ చెబుతున్నాను.

ఇండస్ట్రిలా అనే కంపెనీలో 4,800 మందికి ఉద్యోగాలు ఇస్తామని అన్నారు, ఇచ్చింది ఒకటి కూడా లేదు. ఒడిస్సీ సైన్స్ సిటీ 1 లక్షా 10 వేల కోట్ల బడ్జెట్‌తో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. ఒక్కటి కూడా లేదు.

నాలెడ్జ్ సిటీకి 8,783 ఎకరాలు ఇచ్చారు. ఇంతమటుకు ఉద్యోగాలు ఇవ్వలేదు. రియల్ గృహ నిర్మా ణ్‌లో 30 వేల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. ఇంతవరకూ ఒక్కటి కూడా ఇవ్వలేదు.

అంటే ప్రభుత్వం ఎన్నికల ముందు లక్షలలో వాగ్దానాలు చూపించి, కోటి ఆశలతో వాళ్ల ఆస్తులు అమ్ము కుని చదువుకుని, ఈ రోజు బయటకు వచ్చినప్పటికీ ప్రభుత్వం బాధ్యత లేదని విస్మరించి, చేతులు దులుపు కునే పరిస్థితి ఉంది.

ఉ.10.20

శ్రీ పి. కేశవ్: కం. : ప్రభుత్వరంగంలోకి వచ్చేప్పటికి ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం గతంలో ఏమిచెప్పారంటే, వివిధ స్థాయిలలో 2.5 లక్షల పోస్ట్లు భర్తీచేయటానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని, ఆరు నెలల్లో 50,000 ఎస్.సి., ఎస్.టి. బ్యాక్లాగ్ పోస్ట్లు; 70,000 బి.సి. పోస్ట్లు భర్తీచేస్తామని హామీ ఇచ్చారు. అధికారపార్టీ సభ్యులు ఇదెక్కడో విన్నామని అనుకుంటున్నారు. 2004 కాంగ్రెస్పార్టీ మేనిఫెస్టోలో చెప్పారు. 2009 ఎన్నికల మేనిఫెస్టోలో ఇంకొకమాట అన్నారు, "ఇచ్చిన హామీలన్నీ పూర్తిచేశాము, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చాము, విశ్వసనీయత పెంపొందించుకున్నాము" అన్నారు. విశ్వసనీయత అంటే ఏమిటి? లక్షలాదిమందిని నిరుద్యోగులుగా తయారుచేయడమా?

MR.SPEAKER: Keshav Garu, don't deviate from the Subject.

శ్రీ పి. కేశవ్: డీవియేషన్ కాదు సర్, ఈరోజు నా ప్రైమ్ ఇన్టెన్షన్ ఎంప్లాయ్మెంట్ సర్.

MR.SPEAKER: Keshav Garu, time given should be utilized properly.

SRI P.KESHAV: I will not deviate Sir. ఆరోజు ఉన్న ఖాళీలు 2.50 లక్షలు. తరువాత పదవీ విరమణద్వారా ఏర్పడిన ఖాళీలు లక్ష. ఆ తరువాత ప్రభుత్వం క్రొత్తగా ప్రకటించినవి 77 వేలు. ఈరోజు 4 లక్షల 27 వేల పోస్ట్లు ఖాళీగా ఉంటే ఆ పోస్ట్లు ఈనాడు ప్రభుత్వం భర్తీచేయకుండా పెట్టి ఎంతో గొప్పగా చేస్తున్నామంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అడగండి.

శ్రీ పి. కేశవ్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఎంత? పదవీ విరమణ చేస్తున్నవారి సంఖ్య ఎంత? ఉన్న ఖాళీల సంఖ్య ఎంత? ప్రస్తుతం ఎన్ని ఉద్యోగాల కోసం ఎపిపిఎస్సి ద్వారా రిక్రూట్మెంట్ చేపట్టటం జరుగుతోంది? మిగిలిన ఖాళీలు ఎప్పటిలోగా భర్తీచేస్తారు?

MR.SPEAKER:That is enough, మీవద్ద ఉన్న ఇన్ఫర్మేషన్ ఇచ్చేయండి. You should not deviate so much. లాస్ట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ పి. కేశవ్: ఐ.టి. రంగంలో ఈరోజు ఏమి జరిగింది? ఈరోజు మన రాష్ట్రంలో లోయస్ట్ ఉన్నారు. డిస్టర్బ్‌చేస్తే క్వాలిటీ డిబేట్ జరగదు. ఐ.టి. రంగంలో ఈరోజు మన రాష్ట్రంలో ప్రతి వెయ్యిమందికి 350 మంది ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. అదే జైపూర్‌లో 30 మంది, కొచ్చిన్‌లో 100 మంది ప్రతి వెయ్యిమందిలో ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. ఇది మన రాష్ట్రప్రభుత్వ వైఫల్యం కాదా? దీనికి ఆల్టర్‌నేటివ్ ఏది?

MR.SPEAKER: Keshav Garu, that is enough. Today I think your party will get a chance in the Budget Discussion. You mention all the points in that.

శ్రీ పి. కేశవ్: ఐ.టి. రంగానికి ఈ రాష్ట్ర బడ్జెట్‌లో కోత విధించారు. ఏరకంగా ఐ.టి. రంగానికి ఉద్దీపన కావిస్తారు?

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, అన్నీ బడ్జెట్ డిస్కషన్‌లో అడగమంటున్నారు, మంత్రిగారిచేత సమాధానం కూడా బడ్జెట్ డిస్కషన్‌లోనే ఇప్పించండి..............(అంతరాయం)

MR. SPEAKER: If you are requesting that I will do that. I will ask the concerned Minister to give his reply in the Budget. I will do that. Let us allow the Minister to furnish his reply. Now please sit down.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి: ప్రభుత్వం రాజీవ్ ఉద్యోగశ్రీ క్రింద ఒక మిలియన్ నిరుద్యోగులైన యువతకు వివిధ స్థాయిలలో వివిధ ప్రైవేట్ సంస్థలలో వచ్చే 2 సంవత్సరాలలో ఉద్యోగాలు కల్పించే ఉద్దేశ్యంతో వివిధ వృత్తి నైపుణ్యతా కార్యక్రమాలతోపాటు వివిధ ప్రభుత్వ సంస్థలతో అనగా గ్రామీణ అభివృద్ధి (రూరల్ డెవలప్‌మెంట్), యువశక్తి, సాంకేతిక విద్య, ఉన్నత విద్య, సాంఘిక, వెనుకబడిన తరగతులు, మైనారిటి సంక్షేమం, ఎమ్.ఎ. అండ్ యు.డి., ఐ.టి. అండ్ సి, ఎన్.ఎ.సి. (జాతీయ నిర్మాణ సంస్థ) నోడల్ ఏజన్సీగా పనిచేయుచున్నది. రాజీవ్ ఉద్యోగశ్రీ స్కూల్ డ్రాపౌట్స్‌వారికి షార్ట్ టర్మ్ కోర్స్‌క్రింద ప్రభుత్వ శిక్షణా సంస్థలలో టర్నర్, ఫిట్టర్, వెల్డర్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, డ్రైవింగ్, బార్ బెండర్, పెయింటర్ మరియు సెంట్రింగ్ వర్క్‌వంటి వాటిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. దీనియొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రస్తుత ప్లాన్‌లో ఉద్యోగమేళాలు తరచుగా ఏర్పాటుచేసి నిరుద్యోగులైన యువతకు వివిధ స్థాయిలలో, వివిధ ప్రైవేటుసంస్థలలో ఉద్యోగాలు కల్పించటం. షార్ట్ టర్మ్ ప్లాన్ అంటే స్థానిక సంస్థల ఉద్యోగ అవసరాలను తెలుసుకోవటం. లాంగ్‌టర్మ్ ప్లాన్ అంటే ప్రపంచస్థాయిలో వివిధ ఉద్యోగ అవకాశాలను తెలుసుకోవటం, నిరుద్యోగులైన యువతను వివిధ స్థాయిల్లో గుర్తించటం, పరిశ్రమలకు అవసరమయ్యే శిక్షణ పద్ధతులను ఏర్పాటుచేయటం, ప్రభుత్వ మరియు ప్రైవేటు శిక్షణసంస్థలను గుర్తించటం.

(తెలుగుదేశంపార్టీ సభ్యులనుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ ఎంప్లాయీస్ గురించి చెప్పమంటున్నారు. అది ఒక్కటే చెప్పండి, సరిపోతుంది.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి: ఒక్క నిమిషం సర్. ప్రైవేట్ సంస్థలకు అవసరమైన శిక్షణ పొందినవారిని పంపటం, అదేవిధంగా వివిధ పరిశ్రమల అధిపతులతో, బిల్డర్స్‌తో, రిటైల్ వర్కర్స్‌తో జాతీయ, రాష్ట్ర , జిల్లా స్థాయిలలో మీటింగ్స్ ఏర్పాటుచేయటం చేస్తున్నాము. అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ 2006

సంవత్సరంలో ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెని ఎ.పి. లిమిటెడ్ (OMCAP)ను స్థాపించింది. విదేశాలకు వెళ్లగోరు ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, శిక్షణమరియు వారి బాగోగులు చూడటం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. ఇంతవరకు ఈ సంస్థద్వారా 652 మంది విదేశాలలో ఉద్యోగాలు పొందారు. ప్రవాస భారతీయ మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ ఈ సంస్థను విదేశాలకు వెళ్లగోరే వారికి నైపుణ్యా శిక్షణ, విదేశాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పత్రాలు, వీసా మొదలగువాటిలో అవగాహన అందించే కేంద్రంగా గుర్తించారు. విదేశీ ఉద్యోగ నైపుణ్యత పెంపుదలకు రాజీవ్ ఉద్యోగశ్రీద్వారా ఈ సంస్థ పేరెన్నికగల శిక్షణ కేంద్రాలద్వారా కృషి చేస్తోంది.

(తెలుగుదేశంపార్టీ సభ్యులనుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి ఆగండి. మీరు సుదీర్ఘమైన క్వశ్చన్స్ అడిగితే వారు సుదీర్ఘమైన వివరణలు ఇస్తారు. What is that we can do?

శ్రీ ఆర్. వెంకటరెడ్డి: ఆర్థికమాంద్యం ప్రభావం ఐ.టి. / ఐ.టి. ఆధారిత సేవారంగాలలో ఎక్కువగా ఉంది. మిగిలిన రంగాలలో ఆర్థికమాంద్య ప్రభావం అంతగా లేకున్నను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థికమాంద్యం కారణంగా వృద్ధిరేటు ఆశించిన స్థాయిలో లేదు. అందువల్ల కొత్త ఉద్యోగాల కల్పనలో అనుకున్నంతగా పురోగతి సాధించలేకపోయినప్పటికీ ఒక మోస్తరుగా కొత్త ఉద్యోగాలు కల్పించటం జరుగుతోంది.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా,...............(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ ఉద్యోగాలగురించి ఆయన అడిగారు. మీవద్ద ఇన్ఫర్మేషన్ ఉంటే ఇవ్వండి. Repeat that single question again.

శ్రీ పి. కేశవ్: ఈరోజు డిబేట్ద్వారా బయట యువతకు ఒక మంచి మెస్సేజ్పోవాలి. ఈ సమాధానం వింటే వారు మరింత నిరాశ నిస్పృహలకు గురవుతారు. గవర్నమెంట్ మా వెనుకాల ఉందనే నమ్మకం కలిగేటట్లుగా గవర్నమెంట్ను సమాధానం చెప్పమనండి సర్. మేమేమీ తమాషాగా చెప్పటంలేదు సర్.

MR.SPEAKER: Keshav Garu, what is your question?

శ్రీ పి. కేశవ్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఎంత? పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగుల సంఖ్య ఎంత? ఖాళీల సంఖ్య ఎంత? ఆ ఖాళీలను ఎప్పటిలోగా భర్తీచేస్తారు? ఎస్.సి., ఎస్.టి. బ్యాక్లాగ్ పోస్ట్లను ఎప్పటిలోగా భర్తీచేస్తారు?

మిస్టర్ స్పీకర్: మినిస్టర్గారూ, మీవద్ద గవర్నమెంట్ ఎంప్లాయీస్కు సంబంధించిన స్టాటిస్టిక్స్ ఉన్నాయా?

శ్రీ ఆర్. వెంకటరెడ్డి: డీటెయిల్స్ ఉన్నాయి సర్, ఆ డీటెయిల్స్ వారికి పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్: పంపించండి.

SRI P.KESHAV: Government is hiding sir.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి: కేశవ్‌గారూ, మీరు హౌస్‌లో సీనియర్ మెంబర్. మీరు వేసిన క్వశ్చన్ ఏమిటి, మీరు అడుగుతున్న సప్లిమెంటరీస్ ఏమిటి? క్వశ్చన్‌కు, సప్లిమెంటరీస్‌కు సంబంధం లేకుండా అడిగి మంత్రిగారివద్ద సమాధానం లేదంటే ఎట్లా, సమాధానం రెడీగా ఉండదు. ఫర్నిష్ చేస్తామని చెప్పారు. అంతకంటే మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): ఏమి సమాధానం చెప్పారు సర్?

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇది తప్పు. మీరు కృశ్చన్ చూడండి. క్వశ్చన్ స్కోప్‌ను చాలా వైడ్‌గా తీసుకెళ్లి అన్ని రకాలుగా ఇన్ఫర్మేషన్ అడిగినప్పుడు నా వద్ద ఇన్ఫర్మేషన్ లేదు, I will submit the information to the House అని అన్నారు.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ....................

(అంతరాయం)

MR. SPEAKER: Please sit down. If you do not sit down, your Member will not get the opportunity. మంత్రిగారూ, మీవద్ద గవర్నమెంట్ ఎంప్లాయిస్ రిటైర్‌మెంట్, రిక్రూట్‌మెంటుగురించి ఏదైనా సమాచారం ఉందా? మీ వద్ద ఉంటే you furnish the information to the Hon'ble Member. రిక్రూట్‌మెంట్ వరకు రిటెన్ ఆన్సర్‌లోఇచ్చారు. మిగిలిన ఇన్ఫర్మేషన్ వారికి పంపించండి. అదేవిధంగా కేశవ్‌గారూ, I will give you another suggestion. Please come in another form. We can discuss this issue in a wider range. Come in a different form.

శ్రీ పి. కేశవ్: ఇక్కడే ఇస్తాము, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి, దాని మీద డిస్కస్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్: అదే చెప్పాను కదా| That is not required here. You have to give notice in an appropriate form. I will allow it. Then we will debate on this issue on the Floor of the House.

## పాఠశాల బస్సుల దుస్థితి

ప్రశ్న నెం.28(137)

శ్రీ డి. సుధీర్‌రెడ్డి (లాల్‌బహదూర్ నగర్)- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ప్రధానంగా రాష్ట్రంలో ప్రత్యేకించి హైదరాబాద్‌లో అనేక సంఖ్యలో పాఠశాల బస్సులు మంచి స్థితిలో లేని విషయం వాస్తవమేనా?

ఆ) రవాణాశాఖనుండి ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌ను పొందకుండానే అనేక పాఠశాలల యాజమాన్యాలు బస్సులను నడుపుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) చాలామంది డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌లేని విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, అట్టి గుర్తించిన కేసుల సంఖ్య ఎంత? ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రవాణాశాఖామంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) కొన్ని పాఠశాల బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికేట్, నవీకరించుకోకుండా, పన్ను కట్టకుండా, పర్మిట్లు మొదలగున్నటువంటివి లేకుండా హైదరాబాద్, వరంగల్లు, ఇతర జిల్లాలలో తిరుగుతున్నాయని కనుగొనడమయినది. పాఠశాల బస్సుల రవాణాపై గట్టి నిఘాను ఉంచి, ఉల్లంఘించినట్లు కనుగొన్నప్పుడు కేసులను నమోదుచేయడమవుతున్నది. 2008-09లో 994 కేసులను నమోదుచేయడమయినది. ప్రస్తుత 2009-10 సంవత్సరంలో జూన్‌వరకు 793 కేసులను నమోదుచేయడమయినది. పాఠశాల బస్సుల రవాణాపైన, వాటి నిర్వహణపైన నిరంతరంగా గట్టి నిఘాను ఉంచడమయినది.

**ఉ.10.30**

శ్రీ డి.సుధీర్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో వివిధ కార్పోరేట్‌పాఠశాలల వారు నడుపుతున్న స్కూలు బస్సులు ఎన్ని?వాటికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఎన్నిటికి ఉన్నాయి? నాకున్న సమాచారం మేరకు ఈ రోజు కొన్ని వందల బస్సులు సరియైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ లేకుండానే రోడ్ల మీద తిరుగుతున్నాయి. అలాగే దాదాపు అన్ని బస్సుల్లోనూ ప్రథమ చికిత్స బాక్సులు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రమాదాల బారిన పడి దెబ్బలతో బాధలు పడుతున్నప్పటికీ రవాణా అధికారులు ఆ బస్సులపై తనిఖీని తూతూ మంత్రంగా నిర్వహించడం వల్ల స్కూలు విద్యార్థులు ఇబ్బందులెదుర్కొంటున్నారు. అలాగే ప్రభుత్వం తీసుకురానున్న స్పీడ్ గవర్నర్స్ విధానం క్రింద ఎప్పట్నుంచి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ ఎస్.విజయరామరాజు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కాలేజీలకు సంబంధించి కాని, పాఠశాలలకు సంబంధించి కాని మొత్తం 17,862 బస్సులున్నాయి అందులో 5,827 హెవీ వెహికల్స్. వాటిలో 14,533 బస్సులు సకాలంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందారు. అంటే ప్రతి సంవత్సరం మే నెల 15వ తేదీనాటికి వాటిని రెన్యూవల్ చేయించుకోవాల్సిన అవసరమున్నది. అలా చేయకుండానే రోడ్ల మీద తిరుగుతున్న 994 బస్సుల మీద, అట్లాగే జూన్,30వ తేదీ నాటికి రెన్యూవల్ చేసుకోని 793 బస్సుల మీద కేసులు బుక్ చేసి తగిన చర్యలు తీసుకోవటం జరిగింది. రాజశేఖర రెడ్డి గారు రెండవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత, నేను రవాణా శాఖ మంత్రి అయిన తరువాత స్కూలు బస్సులకు స్పీడ్ గవర్నర్స్ అమర్చుకోవాలని జూలై 16వ తేదీన జీవో ఇవ్వటం జరిగింది. దాని ఎన్ఫోర్స్‌మెంట్ విషయంలో నెల రోజుల వ్యవధి ఇచ్చి ఆగస్టు 15వ తేదీ నాటికల్లా ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించటం జరిగింది. దానికి సంబంధించి చాలా కఠిన నిబంధనలున్నాయి. ప్రత్యేకించి రెవ్యూ మీటింగ్ పెట్టుకొని వారిని ఆదేశించటం జరిగింది. స్కూలు బస్సులు

50 కిలోమీటర్ల వేగం దాటి వెళితే తగిన చర్య తీసుకుంటారు. అట్లాగే డ్రైవర్ కాకుండా క్లీనర్‌తో నడిపించినా పర్మిట్ రద్దు చేయటం జరుగుతుంది.

MR. SPEAKER : Question No.29(330) has been postponed at the request of the Member.

## దేవాదుల ప్రాజెక్టు

ప్రశ్న నెం30 **(439)**

సర్వశ్రీ/శ్రీమతి డి. అనసూయ(ములుగు), పల్లె రఘునాథ రెడ్డి, సత్యవతి రాథోడ్(డోర్నకల్), ఆర్. ప్రకాశ్ రెడ్డి(నర్సంపేట), ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి)– గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) వరంగల్లు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు క్రింద సాగు చేయడానికి ప్రతిపాదించిన ప్రాంతాలు ఎన్ని;

ఆ) ఎప్పటిలోగా ప్రాజెక్టును పూర్తి చేయడమవుతుంది;

ఇ) సదరు ప్రాజెక్టు నిర్మాణానికి మంజూరు అయిన నిధుల వివరాలు, దానిపై చేసిన వ్యయం ఎంత;

ఈ) అయితే, దేవాదుల మూడవ దశకు, నర్సంపేట నియోజకవర్గం పనికి శంకుస్థాపన చేసిన మాట నిజమేనా; అయితే దీనికి కేటాయించిన మొత్తాలు ఎన్ని; ఎప్పటిలోగా పనులను ఆరంభించి, పూర్తిచేయడమవుతుంది;

ఉ) ములుగు నియోజకవర్గంలో దేవాదుల క్రింద సాగులోకి తీసుకురావడానికి ప్రతిపాదించిన ఎకరాలు ఎన్ని?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) ః

అ) వరంగల్లు జిల్లాలో జెసిఆర్‌డిఎల్‌ఐఎస్ క్రింద సాగుచేయడానికి ప్రతిపాదించిన ప్రాంతాలలో ఈ క్రింది మండలాలు చేరి వున్నాయి. అవి హన్మకొండ, శాయంపేట, ఆర్.ఎస్.ఘన్‌పూర్, వర్ధన్నపేట, హుజూరాబాద్, జప్ఫేర్‌గుర్ద్, రఘునాథపల్లి, పాలకుర్తి, లింగాల ఘన్‌పూర్, దేవరుప్పల, జనగాం, చేర్యాల, మద్దూర్, బచ్చన్నపేట, రాయపర్తి, కొండకందాల్, గుండాల, నర్మెట, దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట.

ఆ) ఒప్పందాల ప్రకారం మొత్తం ప్రాజెక్టును 2012 నాటికి పూర్తి చేయడమవుతుంది.

ఇ) 21-06-2003 తేదీ గల ఎంఎస్‌నెం. 463 జి.ఓ. ద్వారా జెసిఆర్‌డిఎల్‌ఐఎస్ మొదటి దశకు రూ. 930 కోట్లను, 29-04-2005 తేదీ గల ఎంఎస్‌నెం. 79 జి.ఓ. ద్వారా రెండవ దశకు రూ. 1820 కోట్లను, 06-02-2009 తేదీ గల ఎంఎస్‌నెం. 23 జి.ఓ. ద్వారా మూడవ దశకు రూ. 5789 కోట్లను మంజూరు చేయడమయింది. 2009, జూన్ నాటికి జెసిఆర్‌డిఎల్‌ఐఎస్ పై చేసిన వ్యయం రూ. 2684.8625 కోట్లు.

ఈ) 3 వ దశ, 5వ, 6వ, 7వ, 8వ వ్యక్తి గత ప్యాకేజీలకు శిలాఫలకాలను వేయడమయింది. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రాంతాలకు మూడవ దశ జెసిఆర్‌డిఎల్‌ఐఎస్ 5 వ ప్యాకేజి వర్తిస్తుంది. దీని కోసం టెండరును ఇంకా ఖరారు చేయాల్సి వుంది. మూడవ దశ జెసిఆర్‌డిఎల్‌ఐఎస్ పనిని 2012 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది. నియోజక వర్గం వారీగా ఎటువంటి ప్రత్యేక మొత్తాన్ని కేటాయించలేదు.

ఉ) ములుగు నియోజకవర్గంలో ఈ పథకం క్రింద ఎటువంటి ఆయకట్టుకు సాగునీరు అందించడం లేదు

మిస్టర్ స్పీకర్: పెద్ద క్వశ్చన్ కాబట్టి ఆన్సర్ కూడా చాలా పెద్దగా ఉంది. సిగ్నేటరీస్ చాలామంది ఉన్నారు. కాబట్టి సింగల్ సప్లిమెంటరీ మాత్రమే అలౌ చేస్తాను.

శ్రీ ఇ.దయాకర్‌రావు: ఈ ప్రశ్నకు సంబంధించి మా జిల్లా వాళ్లు ఇద్దరున్నారు సార్.

మిస్టర్ స్పీకర్: ఇంతమంది మాట్లాడాలంటే మనకున్న టైం కూడా సరిపోదు. ఇంత పెద్ద క్వశ్చన్ అడిగే బదులు వేరే ఫార్మ్‌లో అడిగివుంటే బాగుండేది. పోనీ పోస్ట్‌పోన్ చేయమంటారా? Do you want postponement?

శ్రీ ఇ.దయాకర్ రావు: సరే సర్, పోస్ట్‌పోన్ చేయండి మాకు అభ్యంతరం లేదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU : A Member can request for postponement.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నేను ఆన్సర్ అంతా చెప్పేశాను కద సార్? వాళ్లకు కావలసింది నర్సంపేట, ములుగు గురించే. వాళ్లడిగే వాటికి నేను సమాధానం చెప్పడానికి అభ్యంతరం లేదు.

MR. SPEAKER : Yes, it is postponed. ఇప్పటికి ఓకే. కనీసం నెక్స్ట్ టైం నుండి అయినా దీనిని ఫాలో అయితే బాగుంటుంది. .

## జీరో అవర్

శ్రీ కె.తారకరామా రావు(సిరిసిల్ల): స్పీకర్ సర్, బడ్జెట్‌లో ప్రభుత్వం చేనేత సహకార సొసైటీలకు సంబంధించినచేనేత కార్మికుల రుణ మాఫీ కింద రు. 312 కోట్లతో చేనేత సహకార సంఘాలవారు ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన, రాజీవ్ యువశక్తి క్రింద తీసుకున్న వ్యక్తిగత రుణాలు మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా విపులంగా చెప్పివుంటే బాగుండేదని మా అభిప్రాయం. ప్రధానంగా గత దశాబ్దకాలంగా రకరకాల కారణాల వల్ల ముఖ్యంగా చేనేత కార్మికుల ఆత్మహత్యలకు సంబంధించినంత వరకు ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో, జాతీయ స్థాయిలో కూడా పత్రికల్లో పతాక శీర్షికలకెక్కిన సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి అక్కడున్న కార్మికులలో 90 శాతానికి పైగా ఉన్నది మరమగ్గాల కార్మికులే కాని చేనేత కార్మికులు కారు. కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఇదివరకే మేం వివిధ వేదికల ద్వారా ప్రభుత్వ దృష్టికి చూడా తీసుకొచ్చాము. చేనేత సొసైటీల రుణ మాఫీ వల్ల సిరిసిల్ల లాంటి చాలా ఇబ్బందులతో వున్న ప్రాంతానికి మేలు జరగదు కాబట్టి, అక్కడ మరమగ్గాల కార్మికులు కూడా అత్యధికంగా ఉన్నారు కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే మరమగ్గాల కార్మికుల రుణ మాఫీకి సంబంధించి కూడా ఒకసారి అధ్యయనం చేయాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే వాళ్ల రుణాలు ఎక్కువగా లేవు కాబట్టి, రు. 15 నుంచి రు. 20 కోట్ల వరకే ఉన్నాయి కాబట్టి మరమగ్గాల కార్మికుల రుణ మాఫీని కూడా ఈ పథకంలో చేర్చినట్లయితే, సిరిసిల్లనియోజకవర్గం అత్యంత బాధాకరమైన పరిస్థితుల్లో వున్న నియోజకవర్గం కాబట్టి, వారికి కూడా లాభం జరుగుతుంది కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే ఏదైనా ఆలోచన చేసిందా అని అడుగుతున్నాను. ఒకవేళ చేయకపోతే తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలించాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సర్, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి సమాధానం పంపించటం జరుగుతుంది.

ఉ.10.40

SRI AKBARUDDIN OWAISI : Speaker Sir, first thing is that there is nobody to write in Urdu. Sir, there is no body to write in Urdu here.

MR.SPEAKER : I will verify. Everything is taped. If there is no one to write in Urdu we will take action.

SRI AKBARUDDIN OWAISI : Actually Sir, in the year 1997, 4 Urdu Residential Junior Colleges were opened. One in Hyderabad, the second in Guntur, third in Kurnool and the fourth in Nizamabad. Sir, every year the admissions used to be made on merit basis. But in the year 2006, a new order was issued where the candidates or students seeking admission in these residential colleges were needed to write an entrance test. As many urdu students were not aware of this entrance test, they could not write. Later on, another order was issued stating that admissions could be made on merit basis. This year also entrance test was conducted and very few students appeared. Then the college authorities requested the Higher Education department to issue an order permitting them to admit students on merit basis. Accordingly, an order was issued by the Higher Education department on 20th June that by 25th June, the list should be prepared and by 28th June it should be verified and by July, the list of admitted candidates should be sent. Whole of the process was conducted. Students came and applied. The list was prepared and it was sent to the Higher Education department. Instead of accepting the list submitted by the concerned colleges, the Higher Education department sent the file to the Hon'ble Chief Minister stating that the strength of the students seeking admissions is very less and these colleges could be closed and be

converted into English medium junior colleges. Sir, out of 4 colleges, 3 colleges are run in a rented building. There is one junior college at Barkas in my Constituency. It is a small building. In that there is one high school, one primary school and one urdu residential school. It is very sad to say that there is no Principal, no lecturers, no staff in these 4 colleges.

MR.SPEAKER : What is that you want?

SRI AKBARUDDIN OWAISI : My request through you to the Government is that please appoint Principals, lecturers and staff for these 4 junior colleges, accept the list which has been sent by the college authorities and admit the students so that the students do not lose their one precious year. The strength in these 4 colleges might be less. They can do something to increase the strength but they cannot close the college itself.

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు : సార్, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాం, వారికి సమాధానం పంపడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారూ, సమాధానం తొందరగా పంపించేలా చూడండి. స్పెసిఫిక్ టైము చెప్పాం, దాని ప్రకారం సమాధానాలు పంపేలా చూడండి.

SRI AKBARUDDIN OWAISI : Sir, the students are losing one precious year.......

MR. SPEAKER : One minute....... one minute. You have a separate meeting with the Minister, talk to him and see what can be done .

కుమారి బి.చంద్రావతి (వైరా): Honourable Speaker Sir, నేను ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా వున్న గవర్నమెంట్ హాస్పిటల్స్ కండిషన్ గురించి చెప్పదలుచుకున్నాను. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఫెసిలిటీస్ చాలా తక్కువగా వున్నాయి. అదే విధంగా డాక్టర్స్ కూడా సఫీషియంట్‌గా లేరు. ఉన్న వాళ్లంతా కూడా జూనియర్ డాక్టర్సే, వాళ్లతోటే గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతోంది. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో లేడీ డాక్టర్స్‌ను ఎక్కువగా రిక్రూట్ చేస్తే బాగుంటుంది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయబడుతోంది, అయితే ఈ పథకం గురించి చాలామందికి ఐడియా లేదు. ఏఏ రకం రోగాలు ఈ పథకం క్రిందకు వస్తాయి, ఏ ఏ హాస్పిటల్స్‌లో ఈ పథకం క్రింద ట్రీట్‌మెంటు పొందవచ్చనే విషయం చాలా మందికి తెలియదు కాబట్టి దానిపై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు రాష్ట్రంలో అతిసార వ్యాధి ప్రబలుతోంది, దానికి సంబంధించి ప్రభుత్వం తరపున ఎటువంటి ప్రివెంటివ్ మెజర్స్ తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ : అధ్యక్షా, నిజామాబాద్ సహకార చక్కెర కార్మాగారానికి చెరకు సరఫరా చేసిన రైతులకు సంబంధించిన విషయం గురించి ప్రస్తావిస్తున్నాను. 2007-08 సీజనుకు సంబంధించి టన్ను ఒక్కింటికి రూ. 40 లు చొప్పున దాదాపు రూ. 40 లక్షల పేమెంట్ అలాగే ఉండిపోయింది. సామాన్య

రైతులు మొదలే చెరకుకు గిట్టుబాటు ధరలు లేక నానా అవస్థలు పడుతున్నారు. మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే, ఆ బకాయిలను ప్రభుత్వం తొందరగా సదరు రైతులకు చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాం, తొందరలో వారికి సమాధానం పంపుతాం .

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, హాస్టల్ విద్యార్థుల సమస్యలు ప్రస్తావిస్తున్నాను. వాళ్లు చాలా తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్యన పదేపదే – హాస్టల్ విద్యార్థుల సమస్యలపై అధికారులు గానీ, మంత్రులు గానీ స్పందించమని ప్రకటనలు కూడా ఇచ్చారు. హాస్టల్స్‌లో పడుకోమని చెప్పారు. నేను మాత్రం మూడు, నాలుగు హాస్టల్స్‌లో పడుకోవడం జరిగింది. వాళ్లు చాలా నిక్ర ష్టమైన జీవితాలు గడుపుతున్నారు. హాస్టల్స్‌కు కావలసిన కనీస వసతులు లేవు. కాంపౌండ్ వాల్స్, వంట గదులు, కరెంటు సౌకర్యాలు లేవు. ఏ ఒక్క గదిలో కూడా ఫ్యాన్స్ లేని పరిస్థితులున్నాయి. మంచినీరు లేని పరిస్థితులున్నాయి. విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. చాలీచాలని మెస్ ఛార్జీలతో సతమతమవుతున్నారు. మా నియోజకవర్గంలో గల దామనచర్ల మండలంలో యస్టీ గురుకుల పాఠశాల వుంది, ఆ పాఠశాలలోనే జూనియర్ కాలేజీ కూడా పెట్టడం జరిగింది. హాస్టల్ అదే, క్లాసురూము అదే. వాళ్లు మంచినీరు లేక అవస్థలు పడుతున్నారు. అడవిదేవులపల్లిలో ఒక విద్యార్థి పాముకాటుకు గురై చనిపోవడం జరిగింది. వాళ్లకు ఏమాత్రం రక్షణ లేదు. అనారోగ్యానికి గురవుతున్నారు. అందుకుని హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. వారికి కావలసిన సంక్షేమం గురించి నిధులు కేటాయించాలి. వాటిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలి. మా నియోజకవర్గంలో సగానికి పైగా హాస్టల్స్ రెంటల్ బిల్డింగులలో నడుస్తున్నాయి, సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. ముందు మంచినీటి సమస్యను పరిష్కరించండి. గురుకుల పాఠశాలల్లో ఆర్వోఆర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తగిన చర్యలు తీసుకుని సమాధానం పంపిస్తాం .

శ్రీ యన్. జయప్రకాశ్ నారాయణ(కూకట్‌పల్లి) : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో మంచినీళ్లు మరియు సీవరేజ్ –ఈ రెండింటి కోసమని చాలా కాలం క్రితం గ్రేటర్ హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డును ఏర్పాటు చేసుకున్నాం . దానికి వనరులు చాలా తక్కువగా వున్నాయి. రూ. 23 కోట్లు నెలకు ఆదాయం వస్తే, అందులో రూ. 16 కోట్లు కేవలం నీళ్ల పంపింగ్ ఛార్జీలకు ఖర్చవుతోంది. ఇందులో5వేల మంది సిబ్బంది వున్నారు. మిగతా డబ్బు జీతభత్యాలకే సరిపోతోంది. నిజానికి నగరంలో నగరపాలకసంస్థ ప్రధాన బాధ్యతలు ఏమంటే – మంచినీటి సరఫరా మరియు సీవరేజ్ నిర్వహణ కీలకం అవుతాయి. గ్రేటర్ హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మరియు నగర పాలక సంస లను మీరు వేరు చేయడం చేత, గ్రేటర్ హైదరాబాదు కార్పోరేషన్‌కు దీనిలో బాధ్యత లేకపోవడం చేత ఒకరి మీద ఒకరు నెపమెన్నుకోవడం తప్పితే పనులు జరగడం లేదు. గ్రేటర్ హైదరాబాదు కార్పోరేషన్‌కు రూ. 3500 కోట్ల బడ్జెటు వుంది. హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సీవరేజ్ బోర్డుకు సంవత్సరానికి బడ్జెటు మొత్తం రూ. 300 కోట్ల లోపే వుంది. ఈ పరిస్థితుల్లో సమన్వయం సాధించకపోవడం వల్ల ఒకరి మీద ఒకరు

నెమెమెన్నుకుంటున్నారు. అనేక సందర్భాలలో జిహెచ్‌యంసి బయట వున్న మున్సిపాలిటీలలో వాటర్ లైన్స్ మెట్రోపాలిటన్ వాటర్‌బోర్డు వాళ్లు వేస్తే, ఆ పైన అదే గుంటలలో సీవర్లు వేస్తున్నారు. ఆ సీవర్లు ఏదో ఒక కారణంగా లీకు అవుతుంటాయి. వాటర్ సప్లై 24 గంటలు లేదు కాబట్టి వ్యాక్యూమ్ దాన్ని సక్ చేస్తుండడంతో మంచినీటి పైపుల్లోనే ఆ సీవరేజంతా పోతోంది.

ఉ.10.50

ప్రతి చోట ఇదే తతంగం జరుగుతుంది. ఒకళ్ల మీద ఒకళ్లు భారం పెడుతున్నారు. అందుచేత గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్‌లో మెట్రో పాలిటన్ వాటర్ సీవరేజ్ బోర్డును విలీనం చేసి, దానిని ప్రత్యేక విభాగంగా పెట్టండి. సాంకేతిక నైపుణ్యం కావాలి. ఒకళ్ల మీద ఒకళ్లు వంక పెట్టుకోకుండా వనరులు సరిగా ఇచ్చి , మంచినీరు, సీవరేజ్ సరిగా ఉండేలా చేయాలని మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపించి సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణఖేడ్)ః అధ్యక్షా, నా నియోజక వర్గంలో మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్‌లో వర్షాభావం వల్ల పది శాతం పంటలు వేయలేకపోయారు. వేసిన పంటలు కూడా ఎండిపోయాయి. రైతులు ఈ రోజు నడి రోడ్డున పడ్డారు. పెట్టిన విత్తనాలు, పెట్టుబడి, ఫెర్టిలైజర్స్, కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ మొత్తం నష్టపోయారు. మనుష్యులకు త్రాగడానికి నీరు లేదు. పశువులకు పశుగ్రాసం లేదు. అందువల్ల పశువులను వేరే ప్రాంతాలకు వలసలు పంపుతున్నారు. చాలా పశువులు చనిపోతున్నాయి. అందువల్ల వెంటనే చర్య తీసుకొని పశువులకు పశుగ్రాసం, మనుష్యులకు త్రాగడానికి నీరు ఇవ్వాలని కోరుతున్నాను. దీని గురించి నిన్న ఆంధ్రజ్యోతి పేపర్‌లో నారాయణఖేడ్‌లో పశువులకు గ్రాసం లేదని వ్రాయడం జరిగింది. ఇది వాస్తవమైన విషయం . దీని గురించి అన్ని సమావేశాలలో చెప్పడం జరిగింది. త్రాగడానికి నీరు, పశుగ్రాసం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపించి సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీమతి కవిత ఎం. (మహబూబాబాద్)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో గిరిజనుల భూములు వారి తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్నారు. వాటికి అటవీ హక్కుల చట్టం క్రింద పట్టాలు ఇవ్వడానికి మన కేంద్ర ప్రభుత్వం, మన ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు పార్లమెంట్‌లో ఒక చట్టం తెచ్చారు. దానిని డిసెంబర్ 2005లో ప్రవేశ పెట్టారు. దానిని మన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆ పట్టాలు గిరిజనులకు చెందే విధంగా చేస్తున్నారు. దానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి ఆ పట్టా పాస్‌బుక్స్‌ను సర్వే చేయించడానికి రు.20కోట్ల బడ్జెట్ శాంక్షన్ చేయడం జరిగింది. మన దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్యమంత్రిగారి దయ వల్ల రాష్ట్రంలోని గిరిజనులకు ఈ పట్టాలు పంచే విధంగా చర్యలు జరుగుతున్నాయి. మన రాష్ట్ర గిరిజనులు ఏ జన్మలో పుణ్యం చేసుకున్నారో కాని ఇటువంటి ముఖ్యమంత్రి దొరకడం మా అదృష్టంగా భావిస్తున్నాము.

(అంతరాయం )

MR.SPEAKER: - She is speaking for the first time. Don't discourage her. We should encourage all the youngsters who speak.

శ్రీమతి కవిత ఎం. ః ఇప్పటి వరకు ఎంతమంది లబ్ధిదారులను గుర్తించారు? వాటిలో ఎన్ని ఎకరాలను గుర్తించారు? ఎంతమందికి పట్టాలు పంచారు? మిగతా వారికి ఎప్పుడు పంచిపెడతారో తెలపాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః రిప్లై ఇప్పిస్తాము. రిప్లై పంపించడం జరుగుతుంది. జీరో అవర్‌లో ఒక ప్రశ్న మాత్రమే అడగాలి.

శ్రీ మండవ వేంకటేశ్వరరావు(నిజామాబాద్)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో అందరూ కందిపప్పు గురించి మాట్లాడుతున్నారు. ప్రజలు కందిపప్పు దొరకక ఇబ్బంది పడుతున్నారు. కేజి కందిపప్పు ధర రు.90 నుండి రు.100ల వరకు ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి కందిపప్పు ధర తగ్గింది అని కామెంట్ చేశారు.)

సభ్యులు రేటు తగ్గిందన్నారు సంతోషము. ముఖ్యమంత్రిగారు పేపర్‌లో చాలా పెద్ద యాడ్ ఇచ్చారు. దాదాపు రు.500 కోట్లు నూనెల మీద, పప్పుల మీద ఖర్చు పెడుతున్నామని అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి యాడ్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు ఏ సమస్యా లేదని, కందిపప్పు సమస్య ఉందనే మాట బహిరంగంగా మీటింగులో మాట్లాడారు. అలాగే ప్రభుత్వం స్పందించి కేజి కందిపప్పు రు.30లకు ఇస్తామని ప్రకటన చేశారు. తరువాత అరకేజి రు.22.50లని అన్నారు. అలా ఇస్తున్నారనే ఉద్దేశ్యముతో మా డిఆర్‌సి మీటింగులో ఈ ప్రస్తావన తేవడం జరిగింది. గౌరవ మంత్రుల ఐ విట్‌నెస్ ఉంది. కందిపప్పు మా దగ్గర స్టాకు ఉంది ఎవరూ అడగడం లేదని అన్నారు. మేము కూడా స్పందించి అడగడం జరిగింది. మంత్రిగారు ఆశ్చర్యపోవడం జరిగింది. మేము తరువాత వెళ్లి చూస్తే కందిపప్పులో సోనియా పప్పు కలిపారు.

(ఈ దశలో ముఖ్యమంత్రిగారు, పాలక పక్ష సభ్యుల నుండి నవ్వులు)

కాదు, సోయాబీన్ పప్పు కలపడం వల్ల ఎవరూ కొనడం లేదు. ముఖ్యమంత్రిగారు కూడా నవ్వుతున్నారు. మీ డిపోలలో ఉన్నాయి. సదాశివనగర్‌లో, నిజామాబాద్‌లో రైడ్స్ చేస్తే తెలుస్తుంది. రైడ్స్ చేసి వాస్తవాలు తెలుసుకొని మంచి కందిపప్పు ఇచ్చే విధంగా చర్య తీసుకుంటారని, ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు స్పందిస్తారని కోరుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సభ్యులకు సమాధానం పంపడం జరుగుతుంది.

ఉ 11.00

శ్రీ యం. శ్రీనివాసరావు (భీమిలీ)ః అధ్యక్షా, నా భీమిలి నియోజకవర్గంలోని చిట్టివలస జూట్ మిల్‌లో ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 15 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారికి మూడు నెలల నుండి కూడా అక్రమ లాకౌట్ పెట్టడం జరిగింది. దానికి గవర్నమెంటు ఇంటర్‌వీన్ అయ్యి ఆ జూట్ మిల్లు లాకౌట్‌ను

ఎత్తివేయవలసిందిగా సభ వారిని కోరుతున్నాను. అలాగే మరొక ముఖ్య విషయం. ఈ స్కాలర్‌షిప్పులు అయితే .....

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు జీరో అవర్ అంటే ఒకటే సబ్జెక్ట్, ఒక అంశం. మీరు జూట్ మిల్లు నుండి స్కాలర్‌షిప్పులకు పోతున్నారు. జూట్ మిల్లు వరకు మాట్లాడండి.

శ్రీ యం. శ్రీనివాసరావు : అది మంచి కార్యక్రమం సార్.

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ ప్రొసీజర్ ప్రకారం వన్ సబ్జెక్ట్. జూట్ మిల్లు వరకే మాట్లాడండి ఏమైనా కావాలంటే.

శ్రీ యం. శ్రీనివాసరావు : సిక్ ఇండస్ట్రీస్‌కి ఆల్‌రెడీ అన్‌ఎంప్లాయిమెంట్ వుంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు కొంచెము ప్రత్యేక దృష్టి పెట్టి, ఎలాగూ మనం ఎంప్లాయిమెంట్‌ని క్రియేట్ చేయలేకపోతున్నాము, వున్న ఎంప్లాయిమెంట్‌ను అయినా పోగొట్టకుండా చూడాలని ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను, థ్యాంక్యూ.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

Ms.CHRISTINE LAZARES: - Sir, the issue being raised by me now pertains to both the Hon'ble Minister for Minorities and the Hon'ble Minister for Revenue. This is in connection with the seats for Anglo Indian Community in professional courses. I am deeply thankful to our Hon'ble Chief Minister for giving a bonanza for this community. The issue which I would like to raise is about the Community Certificate. Even earlier I have raised on the Floor of the house as to the grave need for the M.R.O's , D.R.Os. and Collectors to be aware of this minor/microscopic community. We have an opportunity now to have our young people been trained in Professional courses. But without this Community Certificate, it is very difficult to get admission in professional courses. So I request the Hon'ble Ministers through you to immediately give a direction to the concerned and see that the Community Certificate is issued.

శ్రీ అహమ్మదుల్లా మొహమ్మద్ సయ్యద్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా వారికి సమాచారం పంపిస్తాము.

MR.SPEAKER: The House is adjourned for 15 minutes for Tea break.

(Then the House was adjourned for Tea break for Fifteen minutes at 11-03 a.m.)

("టీ" విరామానంతరం సభ ఉ. 11.31 గంటలకు ప్రారంభమైనది)
(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డా.ఎన్. జనార్థన్ రెడ్డి(నాగర్ కర్నూల్): సార్ నమస్కారం.

మిస్టర్ స్పీకర్: ఈ నమస్కారం వెనుక మతలబు కనిపిస్తుంది.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు, బి.జె.పికి చెందిన శ్రీ జి. కిషన్ రెడ్డి తమకు మాట్లాడడానికి అవకాశం కల్పించాలని తమ తమ స్థానాలలో నిలబడి గౌరవసభాపతిని అభ్యర్థించారు)

MR. SPEAKER: Please sit down. అన్నౌన్స్‌మెంట్ ఉంది.

## ప్రకటన

## (29-07-09 తేదీ సాయంత్రం 4-00 గంటలకు సెంట్రల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సెమినార్ గురించి)

MR.SPEAKER : I am to announce to the House that a Seminar will be organized by the Rajaji International Institute of Public Affairs and Administration on Practices and Procedure of Andhra Pradesh Legislative Assembly and Council at 4-00 pm to-day i.e., 29th July, 2009 in the Old Assembly Hall (Central Hall ). All the Members are requested to participate in the Seminar.

హరీష్‌రావు గారూ .....

## సభా కార్యక్రమము

## (28-07-09 తేదీ నాడు హౌజ్‌లో శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుని ఉద్దేశించి శ్రీ కె.రోశయ్య చేసిన కామెంట్స్ గురించి)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మీడియా గురించి ఒక విషయం సార్.

MR. SPEAKER: Not now. We will talk later. Don't deviate from …… Let us leave it there. హరీష్‌రావు గారూ .....

(INTERRUTPIONS FROM SRI G. MUDDUKRISHNAMA NAIDU)

ముద్దుకృష్ణమ నాయుడు గారూ చెప్పండి ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

What is the subject? మీరు చెప్పండి. What is that you want?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: నిన్న రోశయ్య గారు నా మీద చేసిన కామెంట్‌లో ....

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం అండి. బడ్జెట్ డిస్కషన్‌పై 27న మీరు మాట్లాడేటప్పుడు, 28న రోశయ్య గారు మాట్లాడినప్పుడు రికార్డ్స్‌లోకి వెళ్లాయి. వాటిలో whatever is objectionable, I will expunge from the records.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

Please sit down. Whatever is unparliamentary will be expunged from the records. Now, the Hon'ble Minister is also not in the House. He is in the Legislative Council. We will expunge whatever is unparliamentary in both the speeches of the Members. Please sit down. I will go into records. హరీష్‌రావు గారు ..........

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు: నేను మీ పర్మిషన్ అడిగాను. నేను మీకు లెటర్ ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్: మీరు లెటర్ ఇచ్చినా నేను పర్మిషన్ ఎవరికీ ఇవ్వలేదు. You have given me a letter and I have not considered it. I have not given the permission.

(శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

I will go into records. And whatever has to be expunged, I will expunge. O.K. Please sit down.

(శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడుచే తిరిగి అంతరాయం)

That is why we have to be very careful. Please sit down If you sit down, I will talk. Every time నేను చెప్పేది ఏమిటంటే, మనం మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. ఇరు వైపుల వారికి చెబుతున్నాను. I am not telling you only. I am telling to the House. House includes the Minister. Please sit down.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శబ్దం ఎక్కువ ఎటువైపు నుండి వస్తే అటే మ ళ్లుతాము. ఏమి చేస్తాము? నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, 147 మంది కొత్త సభ్యులున్నారు. You, the senior Members, should be an example to the new Members.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మంత్రులకు కాని, ఎం.ఎల్.ఏలకు కాని they does not have a license to talk. Please sit down.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

Let me complete. అన్‌పార్లమెంటరీ మాటలేవైతే ఉన్నాయో that will be expunged from the records. I will go through the records and get back to you. కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

The Minister is not here. ………………………

(శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

We have lost one hour in the morning…

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: నా వెర్షన్‌ని నేను చెప్పాలి కదా.

మిస్టర్ స్పీకర్: నేను రికార్డ్స్ చూసిన తరువాత ఏమి చేయాలో డిసైడ్ చేస్తాను. When the Hon'ble Minister is not here,I will not give you an opportunity. Please let me go through the records

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి: హౌస్ అడ్జర్న్ చెయ్యండి సార్.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు రోశయ్య గారిని పిలిపించాలని డిమాండ్ చేశారు)

మిస్టర్ స్పీకర్ : నేను హౌస్ అడ్జర్న్ చెయ్యను. ఆయన్ని అక్కడి నుండి పిలిపించేది లేదు. I will go through the records.

( ఈ దశలో "We demand apology" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చెయ్యసాగారు)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: నిన్ననే తమరికి లెటర్ ఇచ్చాను. ఆ రికార్డ్సని చూడమని అన్నాను. నాకు ఒక కాపీ ఇవ్వమని అన్నాను. ఇమ్మీడియేట్‌గా లెటర్ ఇచ్చాను. I gave a letter to you. There is a letter with you.

మిస్టర్ స్పీకర్: హరీష్‌రావు గారు, స్టార్ట్ చేయండి. We cannot help it. What to do…..

(INTERRUPTIONS FROM SRI G. MUDDU KRISHNAMA NAIDU)

హరీష్ రావు గారూ . . .. Please sit down. I understand your anguish I will go through the records. Whatever is objectionable, I will expunge those words from the records.

(INTERRUPTIONS FROM SRI G. MUDDU KRISHNAMA NAIDU)

మీకు మైక్ ఇచ్చేది లేదు. మినిస్టర్ గారు వచ్చినతరువాత I will give you an opportunity అని చెప్పాను. Please sit down.

(INTERRUPTIONS CONTINUED)

You are not serious about budget discussion. I cannot help it. What are your priorities, this is what you want, this is how you want to run the House, means, it is left to you and I cannot help..

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: సెక్రటరీ గారికి నేను చెప్పాను. ఇంతకు ముందు కూడా చెప్పాను.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎం. నర్సింహులు: రోశయ్య గారు మాట్లాడిన మాటలు సరిగ్గా ఉన్నాయని రికార్డ్స్ చూసిన తరువాత మీరు చెప్పండి.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: పేపర్స్‌లో రోజూ వస్తాయి. మీరు మాట్లాడింది, ఆయన మాట్లాడింది కూడా పేపర్స్‌లో వస్తాయి. అందుకే మాట్లాడేటప్పుడు సరిగ్గా మాట్లాడాలి. Both sides have to take care of what you are talking.

ఉ.11.40

(అంతరాయం)

MR.SPEAKER: You are not serious in running the House

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సభ హుందాతనాన్ని మీరు కాపాడాలి సార్. శాసనసభా వ్యవహారాల శాఖమంత్రి దిగజారి మాట్లాడారు.

శ్రీ ఎం. నర్సింహులు : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనమీద బాధపడుతున్నారని మేం అనుకొంటున్నాం. రోశయ్యగారిని సభకు పిలిపించి ఏమి జరిగింది, ఆయన ఎందుకు అలా మాట్లాడారని

అడగాలి. ఏమి భాష ఇది? సభ్య సమాజం తల దించుకొనేలా మాట్లాడిన ఆయనను మీరు సభకు పిలిపించండి.

("We demand apology" అని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER : Do you want to continue like this ?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈరోజు పత్రికల్లో వచ్చింది. నీవు ★★ © ........

(అంతరాయం)

MR.SPEAKER : Please sit down. You don't want your leader also to talk?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వారికి ఆ ఆవేదన ఉంటుంది. తప్పకుండా ఉంటుంది. ఒక సభ్యుడికి అన్యాయం జరిగాక, ఆయన (మంత్రి) ఇష్టప్రకారం మాట్లాడినదానికి సభ్యులకు ఆందోళన ఉంటుంది. ఇంత జరిగిన తర్వాత సూమోటోగా మీరు యాక్షన్ తీసుకొని ఉండాల్సింది. కానీ మీరు యాక్షన్ తీసుకోలేదు. మా సభ్యుడు నిన్ననే మీకు లేఖ ఇచ్చారు. ఇంతవరకు రికార్డ్సు చూడలేదని మీరు చెబుతున్నారు. అంటే ఇది ఏవిధంగా అర్థం చేసుకోవాలో మాకు అర్థం కావడంలేదు. ఇదే సభలో మీరు సభ్యులుగా ఉంటే, ఈ మాటలు అన్న తరువాత మీరు స్పేర్ చేస్తారా? ఒక సభ్యునికి అన్యాయం జరిగినపుడు, ఆయన్ను దూషించినపుడు మమ్మల్ని ప్రొటెక్ట్ చేయవలసిన బాధ్యత స్పీకర్‌గా మీకు లేదా? మేం ఈ సభకు తిట్టించుకోవడానికి వస్తున్నామా? ఇపుడు మీరు మమ్మల్ని కూర్చోమని, ఎపుడో చెప్తానని అంటున్నారు. ఈ సభకు మమ్మల్ని ప్రజలు ఎన్నుకుని తిట్టించుకోవడానికి పంపించారా చెప్పండి, మేం కూడా ఒప్పుకుంటాం. మీరు ఈ సభను ఏకపక్షంగా నడపడానికి వీలులేదు. ఆ విషయం మీకు తెలుసు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం . మంత్రులు వారి ఇష్టప్రకారం మాట్లాడితే పడడానికి మేం లేం . అదే సమయంలో మీరు ప్రతి ఒక్క నిమిషానికి ఒక గంట అయింది, అర్థ గంట అయింది అంటూ మేం ప్రజాసమస్యల్ని, ప్రాముఖ్యత లేని సమస్యల్ని మేం లేవనెత్తుతున్నామన్నట్లుగా మాట్లాడుతున్నారు. సభా వ్యవహారాలు అందరి ఆమోదయోగ్యంతో జరగాలి తప్ప ఏకపక్షంగా ఉండకూడదు.

(అంతరాయం)

ఇంత జరిగిన తర్వాత ఇమ్మీడియెట్‌గా you summon the Minister. వారిని రమ్మనండి, అపాలజీ చెప్పమనండి. అపుడే సభ నడుస్తుంది. లేకపోతే సభ నడవడం కరెక్ట్ కాదు.

(శ్రీ వట్టి వసంతకుమార్‌నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please sit down.

(Interruptions)

Please sit down. మీరు కూడా కూర్చోండి.

---

© Expunged as ordered by the Chair.

(అంతరాయం)

ఇపుడు నేను స్పష్టంగా తెలియజేయడం జరిగింది. రికార్డ్సు పూర్తిగా చూసి, 27వ తేదీన మాట్లాడిన దానిని, 28వ తేదీన మాట్లాడిన దానిని............

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : 27, 28 తేదీలలో సభలో ముఖ్యమంత్రిగారున్నారు, మేం తప్పుగా మాట్లాడి ఉండి ఉంటే అపుడే అభ్యంతరం చెప్పాల్సింది.

(అంతరాయం)

మీరు మొత్తం విన్నారు. 27వ తేదీన నేను అన్‌పార్లమెంటరీగా మాట్లాడితే మీరు మైక్ కట్ చేయవచ్చు.

MR.SPEAKER : Please sit down Muddukrishnama Naidu garu. Not only words, expressions are also objectionable. Minister is in the Council. I will go through the records today. If they are objectionable, I will expunge such words from the records. Please sit down.

(Interruptions)

Sit down I say, Sit down I talk to you, sit down. You do not want to hear. You are a senior member.

(Interruptions)

(తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

It is very objectionable. This House cannot run like this. The prestige of the House is very important.

(Interruptions)

Minister garu, please name him, whoever is in the well is not allowed. I do not allow any Minister, Please go back.

(రోశయ్యగారు క్షమాపణలు చెప్పాలని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

This is the way you want to run the House. It is very objectionable. This House cannot run like this. I will not allow the functioning of the House like this. The prestige of the House is very important. I will not allow the House to function like this. I am going to adjourn the House. I am telling you., I will not allow the House to function like this. If you have got anger, keep it with you. You cannot throw it on the Chair here. Go back to your seats. If you want to agree the prestige of the House, this is not the way you should function. You have got the responsibility as the Leader of the Opposition. I have very clearly stated that I will go into the records and expunge whatever is possible. (1) unparliamentary words will be expunged ,(2)If an opportunity is required by Mr. Muddukrishnama Naidu, when the Hon'ble Minister is here, I will give him an opportunity. You don't want to listen anything from the Chair.

The House is adjourned to meet again at 8.30 a.m. to-morrow the 30th July, 2009.

(Then the House adjourned At 11.50 a.m. to meet at 8-30 a.m. on Thursday the 30th July, 2009.)